



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 364 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 20 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# కరవు రహిత రాష్ట్రంగా ఏపీ

- ఐదేళ్లలో రూ.60 వేల కోట్లు
- సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తాం
- కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే 12 వేల కోట్లు వెచ్చించాం
- నదుల అనుసంధానంతో అన్ని ప్రాంతాలకూ నీళ్లిస్తాం
- హంద్రీనీవా నీళ్లు తీసుకువెళ్లి కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నా
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ఐదేళ్లలో రూ.60 వేల కోట్లు ఖర్చు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులకు రూ.12,454 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. శాసనసభలో శుక్రవారం జలవనరులపై నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ.. 'ఏపీని కరవురహిత రాష్ట్రంగా తయారు చేస్తాం. నదుల అనుసంధానం ద్వారానే నీటి కొరత లేకుండా వ్యవసాయానికి ప్రయోజనం కలుగుతుందని నమ్మే వ్యక్తిని. ఇప్పటికే గోదావరి- కృష్ణా నదులను అనుసంధానం చేశాం. ముమ్ముందు వంశధారలో వరదలొస్తే ఆ నీళ్లు పెన్నాలోకి వస్తాయి. అటువంటి విధానం తెస్తున్నాం. నియోజకవర్గాల్లో భూగర్భ జలాలు పెంచేందుకు ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలి. జలాశయాలు ఉంటే వాటిని నింపాలి. రాష్ట్రంలో 2.1 శాతం వర్షాభావం ఉన్నా భూగర్భ జలాలు 1.25 మీటర్లు పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని మేజర్ ప్రాజెక్టులకు నా హయాంలోనే శంకుస్థాపనలు చేశాం. దేశంలో తొలిసారిగా నదుల అనుసంధానాన్ని చేపట్టింది ఏపీనే. రాష్ట్రంలో 1.06 కోట్ల ఎకరాలకు నీరు అందిస్తున్నాం. 2014–19లో తెదేపా సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,417 కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.28,376 కోట్లు వ్యయం చేసింది. మొదటిసారి 94% జలాశయాల్లో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు' అని తెలిపారు. 'హంద్రీనీవా ద్వారా మల్యాల నుంచి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. 738 కి.మీ. దూరం నుంచి నీళ్లు తెచ్చి.. ఎనిమిదిసార్లు నన్ను గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నా. వంద రోజుల్లో రూ.3,800 కోట్లు మంజూరు చేసి, 3,850 క్యూసెక్కుల - మిగతా 2లో

# పారిశ్రామికవేత్తలను భయపెట్టం

- కాలుష్య నిబంధనల అమల్లో అవగాహన కల్పిస్తాం
- రాంకీనో, మరొకరినో లక్ష్యం చేసుకోకూడదు
- 'మన ఉద్దేశం ఉన్నతంగా ఉండాలి. ఎవరినో టార్గెట్ చేయడం కాదు..
- అభివృద్ధిని, పర్యావరణాన్ని, ఉపాధిని సమన్వయం చేసుకోవాలి.
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'పారిశ్రామికవేత్తలను భయపెట్టడం ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదు. ఏదో ఒక పరిశ్రమను లక్ష్యంగా చేసుకోం. అలా చేస్తే పాత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఏముంది? కాలుష్య నిబంధనలు అమలుచేయని పరిశ్రమలు వంద ఉన్నాయి. అభివృద్ధిని, పర్యావరణాన్ని, ఉపాధిని సమన్వయం చేసుకోవాలి. పారిశ్రామికవేత్తలను కూర్చోబెట్టి మాట్లాడి నిబంధనలు అమలుచేయించాలి. సభ్యుల అభిప్రాయాలనూ తెలియజేస్తే ఒక విధానం తీసుకుని అమలుచేయాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. 'మన ఉద్దేశం ఉన్నతంగా ఉండాలి. ఎవరినో టార్గెట్ చేయడం కాదు.. రాంకీయో, మరొకరో కాదు. ఫ్లెక్సీలను నిషేధించేందుకే ఎంతో ఆలోచిస్తున్నాం. ఎన్నో కుటుంబాల ఉపాధి పోతుందనేది మన ఆలోచన. అలాంటిది - మిగతా 2లో



## ఓట్ల చోరీని.. భారత జెన్ జీ అడ్డుకుంటుంది

- భారత్‌లోనూ జెన్–జీ ఓట్ల చోరీని అడ్డుకుంటుందని కాంగ్రెస్ అగ్ర నేత
- రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని యువత, విద్యార్థులే కాపాడుకుంటారు
- వారి పోరాటానికి అండగా ఉంటా: రాహుల్..
- ఇది అంతర్యుద్ధాన్ని ప్రేరేపించడమే: బీజేపీ

5



## లంబాడీల ఎస్టీ హోదాపై సుప్రీంలో విచారణ

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా
- అసలైన ఆదివాసీ తెగలతో పోలిస్తే ఈ వర్గాలు ఇప్పటికే ఆర్థికంగా, సామాజికంగాఅభివృద్ధి చెందాయి

5

## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం–అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?



## లిక్కర్ స్కామ్‌లో జగన్ సోదరుడు

- వైఎస్ అనిల్ రెడ్డి ఇళ్లు, సంస్థల్లో సిట్ సోదాలు
- చెన్నై, హైదరాబాద్‌లో ఏకకాలంలో తనిఖీలు
- చెన్నైలో 7 కంపెనీలు, 2 నివాసాలు, హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మరో సంస్థ
- కీలక డాక్యుమెంట్లు, ఆధారాలు స్వాధీనం
- అనిల్ కంపెనీల ద్వారా లిక్కర్ ముడుపులు విదేశాలకు, వైసీపీ ఎన్నికల ఖర్చుకు తరలింపు
- రెండు కంపెనీల్లో 2020 వరకు డైరెక్టర్‌గా ఉన్న జగన్ భార్య భారతి రెడ్డి
- ఆఫ్రికాలో మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో జగన్‌కు అనిల్ బినామీగా ప్రచారం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జగన్ ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో మరో సంచలనం. ఇప్పటిదాకా జగన్ పీఎస్, మాజీ ఓఎస్డీ, వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, గత ప్రభుత్వంలోని ఐటీ సలహాదారును సిట్ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జగన్ రక్త సంబంధీకుడు, పెదనాన్న జార్జిరెడ్డి కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి పాత్ర ఉన్నట్టు సిట్ విచారణలో తేలింది. శుక్రవారం హైదరాబాద్, చెన్నైలోని అనిల్ రెడ్డికి చెందిన 8 కంపెనీలు, 2 నివాసాల్లో సిట్ సోదాలు చేసింది. పులివెందులలో జన్మించి, చెన్నైలో నివసిస్తూ, ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేసిన అనిల్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు సోదరుడే కాదు అంతకుమించి నమ్మకమైన ఆప్తుడు కూడా. అన్న జగన్ తరఫున ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం మొదలుకొని ఇసుక, లిక్కర్ స్కామ్‌ల్లో ఆయనపై పలు ఆరోపణలున్నాయి. లిక్కర్ స్కామ్‌లో అనిల్ రెడ్డి ప్రమేయంపై సిట్ విచారణలో ఆయన వ్యక్తిగత సహాయకుడు దేవరాజులు ఇచ్చిన సమాచారం చాలా కీలకంగా మారింది. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి(ఏ–33 బాలాజీ గోవిందప్పదీ ఇదే మండలం) చెందిన - మిగతా 2లో

# మెడికల్ కాలేజీలను అమ్మేస్తుంటే ప్రశ్నించకూడదా?

- ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా?
- వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు?
- లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?”
- ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా?
- మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా?
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? అంటూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఛలో మెడికల్ కాలేజీ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేయటంపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. “చంద్రబాబూ.. ప్రజారోగ్య - మిగతా 2లో




## 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు

- వరుసగా ఆరేళ్ల పాటు పోటీ చేయకపోవడంతో రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం
- ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళనలో భాగంగా గుర్తింపులేని పార్టీలపై ఈసీఐ దృష్టి
- మరో 359 పార్టీల గుర్తింపు రద్దు చేసే ప్రక్రియలో ఈసీఐ ఉన్నట్లు సమాచారం

5

# ముగిసిన క్రీడా ఉత్సవం





**ఆగిరిపల్లి, మహానగర్**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల విద్యార్థుల మధ్య ఆటల పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని మండల ఎంఈఓ–1 ఏబేలు, ఎంఈఓ–2 ఆనంద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆగిరిపల్లి మండల నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.పుష్పలత తెలియజేశారు. పోటీలు బాలబాలికలకు విడివిడిగా అండర్–17, అండర్–14 విభాగాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ వంటి 7 విభాగాలలో పోటీలు నిర్వహించారు. అండర్ 17 వాలీబాల్ బాయ్స్ విభాగంలో ఈదర జడ్పీహెచ్ ప్రథమ స్థానం ఆగిరిపల్లి జడ్పీహెచ్ ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ సీనియర్ గర్ల్స్ విభాగంలో ఆగిరిపల్లి జడ్పిహెచ్ బాలికలు విజయం సాధించారు. వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ ప్రథమ స్థానం, వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ ప్రథమ స్థానం సాధించాయి. అలాగే కోకో బాలికల విభాగంలో ఈదులగూడెం హైస్కూల్ ప్రథమ స్థానం బాలుర విభాగంలో సురవరం ప్రథమ స్థానం సాధించాయి... కబాడ్డి బాలుర విభాగంలో ఆగిరిపల్లి జడ్పీహెచ్ఎస్ విజయాలతో మండల స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి విజయ కేతనం ఎగరవేసింది. ఆహ్లాదకర వాతావరణంలో అందరినీ అలరించిన ఈ ఎస్జీఎఫ్ పోటీలను జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయిని పుష్పలత ప్రారంభించగా మండల ఇన్చార్జి ఎన్. శివనాగేంద్రరావు, ఎన్. సుగుణరావు ఎన్. ఉమా మహేశ్వరి, హర్ష, నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తాజుద్దీన్, సుభాని తదితర వ్యాయామ ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహించారు.

## మెడికల్ కాలేజీలను అమ్మేస్తుంటే ప్రశ్నించకూడదా?

-మొదటిపేజీ తరువాయి

రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

"మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం.

..మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణ కోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితో పాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసన మండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయి" అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## పారిశ్రామికవేత్తలను భయపెట్టం

-మొదటిపేజీ తరువాయి



పరిశ్రమల విషయంలో చర్యలు తీసుకుంటే ఇంకెంత ప్రభావం పడుతుంది? ఆక్వా వల్ల రూ.వేల కోట్ల ఆదాయం వస్తోంది. మరోవైపు కాలుష్య సమస్య ఉంది' అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో సిబ్బంది కొరత ఉందని చెప్పారు. శాసనసభలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్లాస్టిక్ వినియోగంపై ప్రశ్నించారు. అనుబంధంగా విజయవాడ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పీసీబీపై తీవ్ర విమర్శలు చేశారు. 'అసలు రాష్ట్రంలో పీసీబీ ఉందా.. లేదా అనేలా ఉంది. అసలు పనిచేస్తున్నట్లు కనిపించట్లేదు. అక్కడికి ఏదైనా పనిపై వెళ్తే, మండలి ఛైర్మన్ కృష్ణయ్య ఉపముఖ్యమంత్రి పేరు చెబుతున్నారు. ఆయన కార్యాలయం చెబితే తప్ప ఏదీ చేసేందుకు అవకాశం లేదంటున్నారు. రాంకీ సంస్థ సముద్రంలోకి వ్యర్థాలు వదిలేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. కారణాలేంటో తెలియదు. ఏ ప్రభావం పడుతోందో తెలియదు. పీసీబీ సరిగా పనిచేసేలా ఉప ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి. పెద్ద చేపల్ని పట్టుకోండి. చిన్న చిన్న అంశాల్లో వంద కారణాలతో అడ్డు చెబుతున్నారు' అని బొండా ఉమా విమర్శించారు.

# కరవు రహిత రాష్ట్రంగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

నీళ్లను కాల్వలో పారిస్తున్నాం. పులివెందులలోనూ ఒక చెరువుకు నీళ్లిచ్చాం. 468 చెరువులు నింపే ప్రయత్నం చేస్తున్నాం. కుప్పానికి నీళ్లిచ్చి జలహారతి ఇవ్వడంతో నా జన్మ సార్థకమైంది. గత ప్రభుత్వంలో హంద్రీనీవాకు 6,300 క్యూసెక్కుల కోసం రూ.6,182 కోట్లు మంజూరు చేసి, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు.

**2027కు పోలవరం పూర్తి**

2019 నాటికి పోలవరం 72% నిర్మాణం పూర్తి చేశాం. గత ప్రభుత్వంలో కేవలం 3.84% పనులు చేశారు. ఇప్పటి వరకు 86.10% నిర్మాణ పనులు పూర్తి చేశాం. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తాం. గతంలో రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మిస్తే గత పాలకుల అసమర్థతతో అది కొట్టుకుపోయింది. ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ డిసెంబరు నాటికి దీన్ని పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్రకు నీళ్లిచ్చే పోలవరం ఎడమ కాలువ పనులకు రూ.960 కోట్లతో టెండర్లు పిలిచాం. అనకాపల్లి వరకు అక్టోబరులోనే నీళ్లు తీసుకువెళ్తాం' అని తెలిపారు.

వైకాపా హయాంలో హంద్రీ–నీవా కాలువలో తాత్కాలిక గేట్లు సెట్టింగ్ వేసి నీటి విడుదల చేసిన రోజే ఆ గేట్లను

ఇలా లారీల్లో తరలించారంటూ సభలో ప్రదర్శించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌లోని చిత్రాలు

**రెండేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు**

రెండేళ్లలో ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్రలో రూ.185 కోట్లు ఖర్చు చేస్తే వంశధార ఫేజ్–2 స్టేజ్–2 పనులు పూర్తవుతాయి. తోటపల్లి తారకరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ, హిరమండలం, వంశధార–నాగావళి, మడ్డువలస, నాగావళి–చంపావతి, జంఝావతి, గండిగెడ్డ ప్రాజెక్టులకు రూ.2,097 కోట్లు వ్యయమవుతుంది. కొత్తగా 1.25 లక్షల ఎకరాలకు నీరివ్వడంతోపాటు 2 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుంది.

వెలిగొండ పనులు అసంపూర్తిగా ఉండగానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు జగన్ డ్రామాలాడారు. రూ.2,059 కోట్లు ఖర్చు చేసి, వచ్చే జులై నాటికి దీన్ని పూర్తి చేస్తాం. వరికపూడిసెల ఎత్తిపోతల ఫేజ్1, 2లకు పర్యావరణ అనుమతులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రాయలసీమకు నీళ్లిచ్చి రతనాల సీమగా మారుస్తాం.




మొత్తం 7,803 కోట్లను ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు పెట్టి, ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.

గత పాలకుల నిర్లక్ష్యంతో 613 ఎత్తిపోతల పథకాలు మూలనపడ్డాయి. రూ.725 కోట్లతో ఎత్తిపోతల ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చి 6.5 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం.

గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి.

శ్రీశైలం ప్రాజెక్టు స్పిల్‌వే భద్రత కోసం రూ.204 కోట్లు, ధవళేశ్వరం బ్యారేజీ కోసం రూ.150 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వచ్చే సీజన్‌కల్లా సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేస్తాం.

చిత్తూరు జిల్లాలో గత ప్రభుత్వంలో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామని రూ.2,144 కోట్ల అంచనాతో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టారు. వాటిని సొంత మనుషులకు ఇచ్చుకున్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) దానికి రూ.25 కోట్ల జరిమానా వేస్తే రాష్ట్ర ఖజానా నుంచి కట్టాల్సి వచ్చింది. రాయలసీమ ఎత్తిపోతలను ఎన్జీటీ నిలిపివేసింది. పనులు నిలిచిపోయిన ప్రాజెక్టు కోసం రూ.923 కోట్లు ఖర్చు చేశారు.

**పట్టిసీమ వాడితే నాకు పేరొస్తుందని ఆపేశారు**

'కృష్ణా డెల్టా, రాయలసీమకు నీళ్లిచ్చేందుకు పట్టిసీమ చేపడితే వైకాపా వాళ్లు అడ్డం పడ్డారు. పట్టిసీమ ద్వారా పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చాం. ఇక్కడ వాడే నీళ్లను శ్రీశైలంలో పొదుపు చేసి, అక్కడి నుంచి రాయలసీమకు అందించాం. పట్టిసీమ నీళ్లతో నాకు పేరు వస్తుందని జగన్ దాన్ని వాడకుండా పక్కన పెట్టారు. జగన్ విధ్వంసంతో పాలన ప్రారంభించి, విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారు' అని మండిపడ్డారు.

**వృథా నీటితో తెలుగు రాష్ట్రాలకు మేలు**

'కృష్ణా, గోదావరి నదుల నుంచి ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 3,782 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోయాయి. ఈ ఏడాది మొత్తంగా గోదావరి నుంచే 5వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయని అంచనా. ఇలాంటి సమయంలో 200 టీఎంసీల నీళ్లు గోదావరి నుంచి బనకచర్లకు తీసుకువెళ్తే రాయలసీమ సస్యశ్యామలవుతుంది. సముద్రంలోకి పోయే నీరు ఉపయోగించుకోగలిగితే ఏపీ, తెలంగాణ కూడా బాగుపడతాయి. కావాల్సింది విద్వేషాలు కాదు' అని అన్నారు.

**బెదిరింపులతో సంస్కరణలు ఆగవు..**

'గత ప్రభుత్వంలో వైద్య కళాశాలలు పెట్టి, యాజమాన్య కోటా పెట్టారు. పీపీపీకి ఇస్తే సమర్థంగా సేవలందుతాయి. అన్ని సీట్లూ ఉంటాయి. పేదలకూ ఉచిత సేవలు అందుతాయి. పీపీపీ విధానంలో చేపట్టినా ప్రభుత్వమే వాటి యజమాని. నిర్మాణం చేపట్టి, గడువు ముగిసిన తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. దూరదృష్టితో ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరు అడ్డుపడినా ఆగదు' అని హెచ్చరించారు.

**పోలవరం, పట్టిసీమలపై జగన్ వ్యాఖ్యల వీడియో ప్రదర్శన**

పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులపై గతంలో వైకాపా అధినేత జగన్, అప్పటి జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యల వీడియోలను సీఎం చంద్రబాబు సభలో ప్రదర్శించారు. పట్టిసీమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నామని, దాన్ని రద్దు చేయాలని జగన్ ఆ వీడియోల్లో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును మొదట 2021 జూన్ నాటికి పూర్తి చేస్తామని, ఆ తర్వాత 2022, 2023, 2025.. ఇలా గడువులు మార్చుతూ జగన్ చేసిన ప్రకటనల్ని చూపించారు. కుప్పం బ్రాంచి కాలువకు హంద్రీనీవా నీళ్లు ఇచ్చేందుకు ఉదయం సినిమా సెట్టింగ్ చేసి, సాయంత్రానికల్లా గేట్లను లారీలో తరలించిన వీడియోనూ ప్రదర్శించారు. పోలవరం త్వరలో పూర్తి చేస్తామని, ఎప్పటికి పూర్తి చేస్తామనే తేదీ, సంవత్సరం చెప్పలేమని అప్పటి మంత్రి అంబటి రాంబాబు చెప్పిన వీడియో చూసి, సభలో నవ్వులు విరిశాయి.

## నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళం



**ఇంద్రకీలాద్రి**

శ్రీ దుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానానికి తాడేపల్లి విజయవాడ క్లబ్ రోడ్డులోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ కు చెందిన గొట్టుముక్కల రామారావు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. రామారావు, నాగమంజుల, మల్నీడి మధుబాబు, నాగప్రియ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

## దేవాదాయ శాఖ ఈఈ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

**విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం**

**విజయవాడ, మహానగర్**

అత్యంత ప్రతిష్టాత్మక విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో విఫలమైనందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వారి కార్యాలయం ద్వారా షోకాజ్ నోటీసులు జారీచేశారు. వీఎంసీకి సమీపంలోని కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్ వేయాలని.. అదేవిధంగా హోల్డింగ్ ఏరియా కంపార్ట్‌మెంట్ ఎత్తును ఆరు అడుగుల వరకు పెంచాలని గతంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే మహోత్సవాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో గతంలో ఇచ్చిన స్పష్టమైన సూచనలు పాటించడంలో ఎండోమెంట్ విభాగం డౌన్ హిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు విఫలమైనట్లు గుర్తించారు. ఇది జిల్లా పరిపాలనకు విఘాతం కలిగిస్తోందంటూ షోకాజ్‌నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణ సమర్పించాలని, విధి నిర్వహణలో అలసత్వానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియజేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలోపు వివరణ అందకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ సోదరుడు

-మొదటిపేజీ తరువాయి

దేవరాజులు లిక్కర్ కేసులో నిందితులైన మిథున్ రెడ్డి(ఏ–4), విజయ సాయిరెడ్డి(ఏ–5), కృష్ణమోహన్ రెడ్డి(ఏ–32), ధనుంజయ్ రెడ్డి(ఏ–31), బాలాజీ గోవిందప్ప(ఏ–33)తో తరచూ జరిపిన సంప్రదింపుల వెనుక అనిల్ రెడ్డి పాత్ర ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. దీంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఏకకాలంలో చెన్నై, హైదరాబాద్‌లోని అనిల్ రెడ్డి 8 వ్యాపార సంస్థలు, 2 ఇళ్లలో మొత్తం 10 చోట్ల సిట్ బృందాలు సోదాలు చేపట్టాయి. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన సోదాలు రాత్రి పొద్దుపోయే దాకా కొనసాగుతూనే ఉన్నాయి. చెన్నైలోని మైలాపూర్ (4), టీ–నగర్ (1), పెరుంగుడి (1), అరక్కు కొట్టై (1) ప్రాంతాల్లోని అనిల్ రెడ్డికి చెందిన 7 కంపెనీలతో పాటు చెన్నైలోని ఆళ్వార్‌పేట, ఇజంబాకంలోని ఆయన నివాసాలపైనా సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న ఆయన వ్యాపార సంస్థలోనూ సోదాలు చేపట్టారు.

**కీలక డాక్యుమెంట్లు స్వాధీనం**

అనిల్ రెడ్డికి చెందిన మొత్తం ఎనిమిది కంపెనీలు షిలోహ్ ఇన్‌ఫ్రా, ఖ్వాన్నా ఎగ్జిమ్, షిలోహ్ ఇండస్ట్రీస్, ఫోరెస్ ఇంపెక్స్, ఇండో రాక్స్, వర్క్ ఈజీ స్పేస్, శ్రీ గోవిందరాజ మిల్స్, ట్రాన్సెల్ బయోలాజిక్స్‌లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మరోవైపు చెన్నైలోని రెండు నివాసాల్లో వైసీపీకి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, అభ్యర్థులకు పంపిణీ చేసిన డబ్బుల వివరాలు, సర్వే నివేదికలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. గత వైసీపీ పాలనలో అనిల్ రెడ్డి పాల్పడిన అనేక అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. జగన్‌కు బినామీ: చెన్నైలో ఉండే అనిల్ రెడ్డి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఏపీలో ఇసుక దోపిడీతో వెలుగులోకి వచ్చారు. జేసీకేసీ అనే సంస్థ ద్వారా రాష్ట్రంలోని సంపదను చెన్నై, బెంగళూరుకు తరలించి భారీగా సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి 2024 వరకూ మద్యం వ్యాపారుల నుంచి తీసుకున్న ముడుపులను వైసీపీ అభ్యర్థులకు పంపిణీ చేశారన్న ఆరోపణలు కూడా అనిల్ రెడ్డిపై ఉన్నాయి. అనిల్ రెడ్డి ఆఫ్రికాలో చేసే మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో జగన్‌కు బినామీ అని వైసీపీలో చెబుతుంటారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డి జైలుకు వెళ్లి మధ్యంతర ఎన్నిక అనివార్యమైతే కడప పార్లమెంటు స్థానం నుంచి అనిల్ రెడ్డిని వైసీపీ తరఫున బరిలో దించేందుకు జగన్ సిద్ధమైనట్లు అప్పట్లో వైసీపీలో బలంగా ప్రచారం జరిగింది. 2012లో అక్రమాస్తుల కేసులో జగన్‌ను సీబీఐ అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ రోడ్డులో దిల్ కుషా గెస్ట్ హౌస్ ముందు అర్ధరాత్రి వరకూ విజయమ్మ, షర్మిల, భారతితో పాటు అనిల్ రెడ్డి భార్య రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

**2020 వరకు భారతి డైరెక్టర్**

లిక్కర్ ముడుపులను అనిల్‌కు చెందిన 8 కంపెనీల ద్వారా విదేశీలకు తరలించడంతో పాటు వైసీపీ ఎన్నికల ఖర్చుకు వాడుకున్నట్లు సిట్ తనిఖీల్లో వెల్లడైంది. ఎన్నికల సర్వే ఖర్చుతో పాటు అభ్యర్థులకు పంపిణీ చేసినట్టు సమాచారం. సిట్ సోదాలు చేసిన అనిల్ 8 కంపెనీల్లో 2 కంపెనీలు షిలోహ్ ఇండస్ట్రీస్, ఫోరెస్ ఇంపెక్స్‌లలో 2020 వరకు వైసీపీ అధినేత జగన్ భార్య భారతి డైరెక్టర్‌గా ఉన్నారు. 2019లో జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆమె కొంతకాలం కొనసాగారు. ఆ తర్వాత ఆమె వైదొలిగారు.

## పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ

**అమరావతి**

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014–2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశు వైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు.



# అసెంబ్లీలో పెద్దేవం గేదెల మృత్యువాత అంశం లేవనెత్తిన ముప్పిడి

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ఆంధ్రప్రదేశ్ వర్షాకాల 2వ రోజు సమావేశాలలో కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు కొవ్వూరు నియోజకవర్గం లో పాడి రైతుల ఎదుర్కొంటున్న అంతు చిక్కని వ్యాధి తో మృతి చెందుతున్న గేదెల సమస్యను శాసన సమావేశంలో ప్రస్తావించారు. వివరాల్లోకి వెళితే గ్రామీణ ప్రాంతాల్లో సైతం పాడి వ్యవసాయం పై కూడా రైతులు మొగ్గు చూపని పరిస్థితుల్లో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో రైతులంతా వ్యవసాయం తొ పాటు పాడి వ్యవసాయం పై కూడా చిన్న సన్న కారు రైతాంగం ఆధారపడి ఉన్నారని, ఇటీవల అక్కడ గేదెలు కు సోకిన వింత వ్యాధి వల్ల మృత్యువాత పడి రైతాంగం కుదేలవుతోందని, వారిని ఆదుకోవాలని, సంబంధిత వైద్యుల నియామకం కూడా చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అసెంబ్లీ లో తన గళాన్ని వినిపించారు. తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో అంతు చిక్కని వ్యాధితో పశువులు చనిపోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. పశు వైద్యుల బృందాలు వస్తున్నాయి నమూనాలు సేకరించి వెళుతున్నాయని ఎన్నో రోజులు గడిచిపోయాయి. రోగ నిర్ధారణ కాలేదని తాళ్లపూడి మండలం పెద్దేవంలో గేదెలు చనిపోవడానికి కారణం ఏమిటన్నది తెలియలేదని మరణాలు ఆగడం లేదని కొన్ని లక్షలు విలువైన పశువులు కళ్లెదుటే విగతజీవులుగా మారుతుండడంతో పశు పోషకులు ఆవేదనకు గురవుతున్నారని, ఎమ్మెల్యే అసెంబ్లీలో తెలియజేసారు. దీనిపై అచ్చెన్నాయుడు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోని పశు పోషకులను ఆదుకుంటామన్నారు.



## ముగ్గుల్లలో స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఇ.ఏసు రాణి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా సమాజమంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని ,స్త్రీ ఆరోగ్యానికి అందరూ తోడ్పాటు అందించాలని చెప్పారు. తదనంతరం స్త్రీ ఆరోగ్యం ఉండడం గురించి వారి అభివృద్ధి గురించి అందరూ కట్టుబడి ఉంటామని గ్రామ నాయకులు, వైద్యఆరోగ్య సిబ్బంది, సిడిఎస్ సిబ్బంది, ప్రజలు తో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ శిబిరంలో 122 మంది మహిళలు వైద్య సేవలు పొందారనితెలియజేసారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం మధుర లక్ష్మీ, పిఎసిఎస్- గెడ్డం కృష్ణ , గెడ్డం తిమ్మారావు, మట్టాడి వెంకట రమణ , కోరా రాంబాబు, సత్యం రామకృష్ణ , పెరుగు శ్రీనివాస్,వైద్య ఆరోగ్య సిబ్బంది,ఐ సి డి ఎస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 2025 టీచర్ సెలక్షన్‌లో ఎంపికైన ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఏ పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘం సీతానగరం మండల శాఖ ఆధ్వర్యంలో 2025 టీచర్ సెలక్షన్లో ఎంపికైన ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఏ పి యు ఎస్అధ్యక్షులు శిష్ట చలపతి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ నగేష్, గౌరవ అధ్యక్షులు ఎం. రామకృష్ణ, ముఖ్య అతిథులుగా విచ్చేసి, ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు.అదేవిధంగా సీతానగరం మండల అధ్యక్షుడు ఫణి బాబు, ప్రధాన కార్యదర్శి కె ఎన్ బి.బిలక్ష్మీ పాల్గొని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, ఏపీయూఎస్ ఉపాధ్యక్షులు ఆర్. రామకృష్ణ, పిఎల్. ఫణి కుమార్, ఉమామహేశ్వర, రాజేష్ కీలక భూమిక వహించి, కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో కీలకమని, కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు తమ ప్రతిభ, కృషి, సేవాభావంతో విద్యా రంగంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు దృష్టికి రాజానగరం నియోజకవర్గ సమస్యలుబిబత్తుల.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం అసెంబ్లీ అనంతరం చంద్రబాబు నాయుడు కలిసి కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని %ుణ% దత్తత తీసుకోవాలని,శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని త్వరగా పునః నిర్మించాలని కోరారు. పురుషోత్తంపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో భూములు కోల్పోయిన 92మంది రైతులకు నష్టపరిహారం,కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం భూములు 22(%ూ)(1)(జ%) నిషేధిత జాబితాలో చేర్చినా ఇనాం భూములను తొలగించి రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో గత ప్రభుత్వం 2019-2024 వరకు జరిగిన అవినీతి, అక్రమాలపై %జ×ణ% విచారణ జరిపించాలని,రాజానగరం నియోజకవర్గంలో రూ.681.90 కోట్లతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం ద్వార ఇంటింటికీ త్రాగునీరు అందించాలని, వైసీపీ ప్రభుత్వంలో సేకరించిన 586 ఎకరాల ఆవ భూముల కుంభకోణంపై %జదీ×% విచారణ జరిపించాలని చంద్రబాబు నాయుడు కోరి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.



## అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు అందుకున్న డా.ద్వారపూడి శ్రీను

- నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ప్రధానం
- సి.సి.యమ్ ట్రస్టుకు దక్కిన పురస్కారం



**హైదరాబాద్,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బుచ్చియ్యనగర్ గ్రామానికి చెందిన ఒక సాధారణ వ్యక్తి ద్వారపూడి శ్రీను దైవసేవ చేస్తు,రాజమండ్రి ఆటోనగర్ లో వెల్డింగ్ పని చేసుకుంటున్నాడు. సి.సి.యమ్ ట్రస్టును రాజమండ్రిలో ప్రారంబించి నాటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. ఈ నెల 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకుని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మోర్డ్ ఇంటర్ నేషనల్ ఆర్గనేషన్ వారు దేశంలో సేవాకార్యక్రమాలు చేస్తున్న సామాజిక సేవకులకు అంతర్జాతీయ శాంతి ప్రతిభ పురస్కారాలు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితులుగా అడిషనల్ సూపర్ డెంట్ శ్రీరామదాసు,సినినటి రాగిణి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు అని ద్వారంపూడి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు మాట్లాడుతూ ప్రపంచం శాంతి దినాన్ని పురస్కరించుకుని అవార్డులను అందజేయడం చాల అభినందనీయమని అన్నారు. పగ ప్రతీకారాలు మాని ప్రశాంతంగా జీవిస్తే అప్పుడే నిజమైన శాంతి లభిస్తుంది అన్నారు. సినినటి రాగిణి మాట్లాడుతూ సినిమాలు ద్వారా వినోదం లభిస్తుంది. సేవాపరుల ద్వారా సేవలు లభిస్తాయి. భగవంతుని ఆశీస్సులు వలనే సేవచేయగలం అన్నారు. మోర్డ్ సంస్థ చైర్మన్ డా.మోర్డ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా గత 27 సంవత్సరాల నుండి ప్రపంచంలో ఎందరికో అవార్డులను ఇవ్వడం జరిగింది. ఈరోజు సుమారుగా 53 మందికి ప్రపంచ శాంతి ప్రతిభ అవార్డులను ఇవ్వడం జరిగింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ మరియు మోర్డ్ ఫౌండేషన్ 28వ వార్షికోత్సవ సందర్భంగా 18వ గురువారం 2025 న హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఎన్జీవో పీస్ అవార్డ్ తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ 2025 డాక్టర్ వంశీకృష్ణ, ఆర్గనైజర్ డాక్టర్ అందేకర్ శ్రీనివాస్, రాష్ట్ర లీడింగ్ సోషల్ ఆక్టివిటీస్ మరియు

ముఖ్య అతిథులు రెవ. ఫ్లెక్స్ ఓఫోసుడిజన్ వెస్ట్ ఆఫ్రికా, రామదాస్ తేజ వత్తు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డిజిపి, హీనా భాటియా డ్రాగన్ ఆల్ లీడ్, ఉప్పాల శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, బాబు మోహన్ ప్రముఖ భారతీయ సినిమా నటుడు మరియు రాజకీయవేత, ప్రముఖ హాస్య నటి రాగిణి, సృజన మిస్ యూనివర్సల్ 2022 మలబార్ గోల్డ్ మోడల్, దివ్య పిలై తండేల్ మూవీ నటి,బ్రహ్మానందం మూవీ హీరో బన్నీ రాజు, డాక్టర్ గంగి మల్లేష్ మిస్టర్ ఇంటర్నేషనల్, మీను సింగ్ క్రోన్ విన్నర్ మిస్ ఇండియా, స్పిరిట్ మూవీ టీం శ్రీధర్ నాని, చేన్నబోయిన రైతు నరసమ్మ వెంకటేశ్వర్లు ప్రొడ్యూసర్స్, మీతు హీరోయిన్, జూనియర్ రాజశేఖర్, డాక్టర్ పంకజ్ కత్వాని కింగ్స్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డర్,పలు స్వచ్ఛంద సేవ సంస్థలు బిషప్ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** అమరావతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు కార్యక్రమాల గురించి రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ చర్చించారు. సీతానగరం మండలంలో పురుషోత్తంపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో భూములు కోల్పోయిన 92 మంది రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. వరద ముంపు సమస్య దృష్ట్యా సీతానగరం మండలం లో గల ములకల్లంక గ్రామాన్ని బొబ్బిలంకకు తరలించాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలో రూ.681.90 కోట్లతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం ద్వార ఇంటింటికీ త్రాగునీరు అందించాలని కోరారు.రోడ్డు పనులను నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు ప్రారంబించాలని కోరారు. పై విషయాలు అన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ తెలియచేసారు.



## పేదవారికి భోజనాలు సమర్పించిన శెట్టిగంగరాజు కుటుంబం




**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:** కొవ్వూరు మండలం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని దేవరపల్లి గ్రామానికి చెందిన శెట్టి గంగరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం తో కొవ్వూరు గోష్పద క్షేత్రం, రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న పేదవారికి భోజనాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు,సాధానాల కిషోర్ లు పాల్గొన్నారు.

## ప్రతి దళితవాడలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలి

- జువ్వల రాంబాబు



**విశ్వం వాయిస్ న్యూస్- కొవ్వూరు** ప్రతినెల 30వ తేదీ ఫిబ్రవరి 28వ తేదీన ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ డే “పౌర హక్కుల దినోత్సవం జీవో నెంబర్ 28 ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి మండలంలో ఒక గ్రామంలో వార్డులో నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వూరు సబ్ డివిజనల్ అధికారి ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత కి కేవీపీస్ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి. న్యాయవాది జువ్వల రాంబాబు, సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. సుందరబాబు లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు డాక్టర్ రాణి సుస్మిత కి పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా బలహీన వర్గాలు దళితులు నివసించే ప్రాంతాల్లో జరపటం వల్ల ప్రజలకు అలాగే కుల వివక్ష చూపుతూ అంటరానితనం పాటించే వాళ్లకు కుల దురహంకార దాడులకు పాల్పడే వారికి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తే పడే కఠిన శిక్షలు అవగాహన చేసుకొని దాడులకు వెనుకంజ వేస్తారని వివరించారు. ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత స్పందిస్తూ జీవో నెంబర్ 128 అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని దళితుల పై దాడులు జరిగే ప్రదేశాల్లో పర్యటించి నిందితుల పై చర్యలు తీసుకుంటామని దళితులకు అండగా ఉంటామని అన్నారు.

## జయలక్ష్మి సొసైటీ డిపాజిటర్లకు సొమ్ము తిరిగి చెల్లించాలి.

- బాధితులకు న్యాయం చేయాలి,
- జయలక్ష్మి సొసైటీ స్టీరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీ డిపాజిటర్ల సొమ్ము తిరిగి ఇప్పించాలని డిపాజిటర్లు డిమాండ్ చేశారు. నష్టపోయిన డిపాజిటర్లతో ఏర్పడిన జయలక్ష్మిఎన్.ఎ.ఎం. కో ఆపరేటివ్ సొసైటీ బాధితుల స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఇ.రఘు భూషణ్, గౌరవాధ్యక్షుడు టి.వి.డి. ఎన్.వి.ప్రసాద్ శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జయలక్ష్మి డైరెక్టర్ల బోర్డును రద్దు చేయాలని, చైర్మన్ తో సహా వారందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.బాధితుల సంక్షేమానికి పీని చేయని బోర్డు ఎందుకని వారు ప్రశ్నించారు.బోర్డులో ఉన్న అవినీతిపరులను తక్షణం తొలగించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.విలేకరుల సమావేశంలో కార్యదర్శి ఎస్.వి.వి.రెడ్డి,కోశాధికారి ఎస్.ప్రభాకరరావు,తదితరులు పాల్గొన్నారు.

విశ్వవాయిస్

# ఎడిటర్ వాయిస్

## దారితప్పుతున్న ఆత్మగౌరవ ఉద్యమం

భారతదేశంలో మొట్టమొదట విప్లవాత్మక సంస్కరణలకు బీజంవేసిన వ్యక్తి పెరియార్ ఇవి రామస్వామి. ఆయన గొప్ప రాజకీయవేత్త, ఆత్మగౌరవ ఉద్యమం వ్యవస్థాపకులు. ఈ ఏడాదికి పెరియార్ ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమానికి వందేళ్లవుతుంది. ఆ విప్లవ నాయకుని గురించి మాట్లాడుకోవాలంటే ఆధిపత్యం, అణచివేత, ఛాందస భావాలపై ఆత్మగౌరవ రణభేరి గురించే. ఈ ఉద్యమం తమిళనాడు ప్రజల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవనంలో పెను మార్పులకు సృష్టించింది. దక్షిణ భారతదేశంలో ద్రావిడ ఉద్యమానికి ఆజ్యం పోసింది. వెనుకబడిన వర్గాలలో చైతన్యాన్ని రగిలించింది. ఈ సందర్భంగా వందేళ్ళ ఆత్మగౌరవ ఉద్యమ ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకోవాల్సిన సమయమిది. తమిళనాడులో 1925లో ఇవి రామస్వామి ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న కులవ్యవస్థ, బ్రాహ్మణ ఆధిపత్యం, సామాజిక అసమానతలపై సవాల్ విసిరారు. అనేక రూపాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను అంతమొందించడానికి కృషిచేశారు. పూజారులు లేకుండా ఆత్మగౌరవ వివాహాలు జరుపుతూ చట్టపరమైన గుర్తింపు ఇచ్చారు. భారతదేశంలో మొదటిసారిగా చట్టబద్ధంగా గుర్తించబడిన వివాహాలు ఇవే. అట్టడుగు వర్గాలకు కులాల మధ్య సమానత్వం, గౌరవాన్ని ప్రోత్సహించారు. హేతుబద్ధమైన ఆలోచనను ప్రోత్సహిస్తూ, గుడ్డి ఆచారాలను వ్యతిరేకిస్తూ శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేశారు. ఆయన సంస్కరణవాద, తార్కిక ఆలోచనలను వ్యాప్తి చేయడానికి 'కుడి అరసు' అనే తమిళ వారపత్రికను ప్రచురించారు. పెరియార్ సమానత్వాన్ని ప్రబోధించి, సామాజిక అసమానతలపై పోరాడిన జ్యోతిరావు ఫూలే, బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో గాఢంగా ప్రభావితమయ్యాడు. 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. తదనంతర కాలంలో కాంగ్రెస్ పెద్దలతో విభేదించి దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వమే ముఖ్యమని పోరాడారు. కేరళలో 1924-, 25లో అంటరానితనానికి వ్యతిరేకంగా, ఆలయ ప్రవేశ హక్కుల కోసం జరిగిన వైకోమ్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆయన సామాజిక విప్లవపోరాటం తమిళనాడులో పెనుమార్పులను తీసుకువచ్చింది. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, విద్య మద్దతు వంటి ప్రగతిశీల సామాజిక విధానాలను పునాదిపడ్డది. ఇప్పటికీ తమిళనాడు ఉద్యమాలు, ప్రభుత్వ విధానాలు దేశరాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఆయన ఆత్మగౌరవ ఉద్యమ ప్రభావంతో లౌకిక, సమానత్వ భావాలు భారత రాజ్యాంగంలో చేర్చబడ్డాయి. ప్రశ్నించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం లాంటి అంశాలను ప్రాథమిక విధులలో అధికరణ 51ఎ(హెచ్)లో పొందుపరిచారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 42% బిసి రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ జరుగుతున్నది. పెరియార్ ఆత్మగౌరవ నినాదంతో ద్రావిడ కజగం అనే రాజకీయ సంస్థను ఏర్పాటు చేశాడు. దీన్నుంచే తమిళనాట రాజకీయ పార్టీలైన డిఎంకె, ఎఐఎడిఎంకె వంటివి పుట్టాయి. నేటికీ ఇవే అక్కడి రాజకీయాలను శాసిస్తూ ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి. పెరియార్ ఆత్మగౌరవ పునాదుల మీదనే దేశంలో అట్టడుగు వర్గాలనుంచి పలు రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఆవిర్భవించిన పార్టీలు ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. దేశంలో కులచైతన్యం, కులగణన, రాజకీయ డిమాండ్లు, రిజర్వేషన్స్ పెంపుపై చర్చ జరుగుతుంది. మరోవైపు కులాధిపత్య రాజకీయాల్లో వెనకబడిన వర్గాలు, మహిళల అవకాశాలకు దూరమవుతున్నారు. ఛాందస భావాలు, గుడ్డి నమ్మకాలు ప్రబలుతున్నాయి. ప్రశ్నించే వారిపై దాడి జరుగుతుంది. కుల, మతపరమైన అస్తిత్వ రాజకీయాలు మళ్లీ తలెత్తిన సందర్భంలో పెరియార్ ఉద్యమం ప్రబోధించిన భావాలు తిరిగి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో సెయింట్ ఆంటోనీ కళాశాలలో 'ఆత్మగౌరవ ఉద్యమం, దాని వారసత్వం' పై సదస్సు జరిగింది. పెరియార్ ఇవి రామస్వామి స్థాపించిన ఆత్మగౌరవ ఉద్యమం వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. భారతదేశంలో ఇలాంటి ఆత్మాభిమాన ఉద్యమం గురించి చర్చ జరగకపోవడం గమనార్హం. నేటికీ మెజారిటీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలు అగ్రకుల రాజకీయ పార్టీల నీడలోనే బ్రతుకుతున్నారు. తమ విముక్తికి సంబంధం లేని పరధర్మంలో జీవిస్తున్నారు. ఇదెలా ఆత్మగౌరవమవుతుంది?. మనువాద భావజాలంపై ప్రతిఘటనే పెరియార్ ఉద్యమం . ఇదీ నిచ్చినమెట్ల కులవ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనం, మహిళల అణిచివేత వంటి వాటిపై ధిక్కార స్వరమే. ఇప్పటికీ వీటి ఛాయలు సమాజంలో పరోక్షంగా కొనసాగుతున్నాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే నేడు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తెలుగు చిత్ర సీమ రారాజులు









తెలుగు చిత్రసీమను దశాబ్దాల పాటు నిరాటంకంగా ఏలిన రాజులు ఇద్దరు. ఒకరు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రాముడు, మరొకరు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. చిత్ర సీమలో నటులుగా పోటీ పడినా, జీవితంలో సోదర భావంతో మెలిగిన ఇరువురూ తెలుగు ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. డాక్టర్ నందమూరి తారక రామారావు, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు... ఇద్దరూ ఇద్దరే. తెలుగు చిత్రరంగానికి రెండు కళ్లు. తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోలకు కొరతగా ఉన్న రోజుల్లో ప్రవేశించి, తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి చేరుకుని తెలుగు జాతి గర్వించదగ్గ చిత్రాలను ఇద్దరూ అందించారు. దశాబ్దాల తరబడి తెలుగు చిత్ర పరిశ్రమకు వీరిద్దరూ రథచక్రాలుగా నిలిచారు. తెలుగు చిత్రరథాన్ని తెలుగు గడ్డకు తరలించడానికి ఎంతో కృషి చేశారు. అంతేకాదు వీళ్లిద్దరూ తెలుగు చిత్ర పరిశ్రమకు క్రమశిక్షణ నేర్పారు. ఆరోగ్య విషయాలతో సహా అన్నింటా క్రమశిక్షణతో మెలిగారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గుర్తింపు, గౌరవం, హోదా, డబ్బు తెచ్చిపెట్టిన ఘనత వీరిద్దరిదే. 'స్టార్‌డమ్' అనే మాట ఈ మహానటుల కాలంలోనే తెలుగునాట ప్రవేశించింది. అయితే ఆ అగ్ర శ్రేణి కథా నాయకుల మధ్య కొన్ని పోలికలున్నాయి. ఇద్దరిలో కొన్ని సారూప్యాలు, మరికొన్ని వైరుధ్యాలు కూడా ఉన్నాయి. ఇద్దరూ హీరోలు కాకముందు స్టేజీ మీద స్త్రీ పాత్రలు పోషించారు. అక్కినేని 'హరిశ్చంద్ర'లో చంద్రమతి వేషం వేస్తే... 1940లో కాలేజిలో ఇంటర్ చదివే రోజుల్లో 'రాచమల్లు దౌత్యం' నాటకంలో నందమూరి నాగమ్మ వేషం వేశారు. 1932లో మాట నేర్చి, టాకీ చిత్రానికి శ్రీకారం చుట్టిన తెలుగు సినిమా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో నాగేశ్వరరావు చిత్రరంగం లోకి ప్రవేశించారు. ఆయన వచ్చిన ఏడేళ్ల అనంతరం రామారావు సినీ రంగ ప్రవేశం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు మొదటి చిత్రం 'ధర్మపత్ని'. ఎన్టీఆర్ తొలి సినిమా 'మనదేశం'. వీరు మొదటి చిత్రాల్లో గుర్తింపు పొందని పాత్రల్లో నటించారు. అంతేకాదు ఆ తర్వాత కొన్నేళ్లకు ఆరు నెలల తేడాతో హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. అక్కినేని అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేస్తే.. ఎన్టీఆర్ రామకృష్ణ హార్టికల్చరల్ సినీ స్టూడియోస్ స్థాపించారు. తెలుగు వెండి తెర స్వర్ణ యుగం తొలి దశాబ్ద కాలంలో విడుదల్కెన చిత్రాల సంఖ్యలో సగభాగం ఈ మహానటులు నటించిన చిత్రాలే ఉండటం గమనార్హం. మకుటం లేని మహారాజుల్లా అగ్ర నటులుగా కొనసాగిన వీరిద్దరూ ఎలాంటి భేషజాలకు పోకుండా పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలు 14 సినిమాల్లో కలిసి నటించారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ ఇద్దరు అగ్రనటులు ఇన్ని సినిమాల్లో ఇన్ని బానర్స్‌లో కలిసి నటించలేదు. ఇది ఒక రికార్డు.

1950లో 'పల్లెటూరి పిల్ల'తో ప్రారంభించి, ఆ తరువాత సంసారం (1950), పరివర్తన (1954), మిస్సమ్మ (1955), తెనాలి రామకృష్ణ (1956), చరణదాసి (1956), మాయాబజార్ (1957), భూక్కెలాస్ (1958), రేచుక్క (అక్కినేని గెస్ట్.. 1954), గుండమ్మ కథ (1962), శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), చాణక్య-చంద్రగుప్త (1977), రామకృష్ణులు (1978), చివరగా సత్యం-శివం (1981) చిత్రాల్లో వీళ్లిద్దరు కలిసి నటించారు. శ్రీకృష్ణార్జున యుద్ధం చిత్రం తరువాత దాదాపు 14 ఏళ్లపాటు ఈ అగ్రనటులిద్దరి మధ్య మాటలే లేక పోవడం గమనార్హం. మళ్లీ 1977లో విడుదల్కెన 'చాణక్య - చంద్రగుప్త' చిత్రంతో ఈ ఇద్దరు అగ్రనటులు కలిసి నటించారు. ఈ చిత్రాన్ని రామారావు ఆయన సొంత నిర్మాణ సంస్థ రామకృష్ణ సినీ స్టూడియోస్ బ్యానర్‌లో స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ చంద్రగుప్తుడుగా నటిస్తే.. అక్కినేని చాణక్యుడిగా నటించారు. తమిళ అగ్ర నటుడు శివాజీ గణేషన్ ఈ చిత్రంలో అలెగ్జాండర్ పాత్రలో నటించారు. చాణక్య చంద్రగుప్త తరువాత తన రెగ్యులర్ ప్రొడ్యూసర్ వి.బి.రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నాగేశ్వరరావు నిర్మించిన రామకృష్ణులు చిత్రంలో కలిసి నటించారు. ఎన్టీఆర్ పెద్ద అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు నిర్మాణంలో కే.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన సత్యం - శివం వీరిద్దరి కలయికలో వచ్చిన చివరి చిత్రం. తెలుగు చిత్ర పరిశ్రమను విస్తృతం చేయాలనే లక్ష్యంతో, ధ్యేయంతో కృషి చేసిన అక్కినేని, నందమూరి సేవలను ప్రేక్షకులే కాదు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. 1968 జనవరి 26న ఇద్దరినీ ఒకేసారి పద్మశ్రీ బిరుదుతో సత్కరించి, గౌరవించడం విశేషం. 1964లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నంది అవార్డులు ఈ ఇద్దరు అగ్ర నటులు నటించిన చిత్రాలకు దక్కడం విశేషం. ఈ అగ్ర నటులు ఇద్దరూ హిందీ సినిమాల్లో నటించారు. అక్కినేని 'సువర్ణ సుందరి' హిందీ రీమేక్‌లో నటిస్తే...ఎన్టీఆర్ 'చండీరాణి', 'నయా ఆద్మీ' సినిమాల్లో నటించారు. వీళ్లిద్దరు తమిళంలో కూడా తమ సత్తా చాటారు. ఏఎన్నార్, ఎన్టీఆర్ ఇద్దరూ కృష్ణా జిల్లా నుంచి వచ్చినవారే. అక్కినేనిది గుడివాడ తాలూకా వెంకట రాఘవపురం, రామారావుది నిమ్మకూరు. వీరిద్దరూ సినీ పరిశ్రమకు నట వారసులను అందించారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన మూడో తరం నట వారసులు కూడా సినిమాల్లో తమదైన ప్రత్యేకతతో రాణిస్తుండటం విశేషం.ఎన్టీఆర్ తన అర్ధాంగి జ్ఞాపకార్థం బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించారు. అక్కినేని తన జీవిత భాగస్వామి పేరిట అన్నపూర్ణ స్టూడియో కట్టించారు. ఈ అగ్ర నటుల భార్యలు వీరిద్దరి కంటే ముందు కన్ను మూసారు. అక్కినేని కంటే ఏడాదిన్నర పెద్ద అయిన ఎన్టీఆర్ సినిమాల్లో రావడానికి పెద్దగా కష్టపడలేదు. వెయ్యి నూట పదహార్ల అడ్వాన్సుతో బి.ఏ.సుబ్బారావు సినిమాలో రామారావు హీరోగా బుక్ అయ్యారు. పాత్రల ఎంపికలో అక్కినేని ఆచితూచి అడుగులు వేస్తే..ఎన్టీఆర్ మాత్రం హీరోయిజం వున్న సినిమాలతో పాటు ప్రతి నాయక పాత్రలు తాగుబోతు, దివ్యాంగుల పాత్రలు వేయడానికి వెనకడుగు వేయలేదు. తన తన నట జీవితంలో ఏఎన్నార్ ఎపుడు కృష్ణుడి పాత్రని వేయలేదు. కానీ సిపాయి చిన్నయ్య చిత్రంలో ఓ పాటలో కృష్ణుడిగా కాసేపు అలా కనిపించారు. రాజకీయాల్లోకి ప్రవేశించి పార్టీ పెట్టాలనుకున్నప్పుడు అక్కినేనితో సంప్రదించి, ఆయనని కూడా రాజకీయాల్లోకి ఆహ్వానించారు రామారావు. తన ఆరోగ్య కారణాల వల్ల రాలేనని చెప్పి, తన అభినందనలు తెలియ జేసారు నాగేశ్వరరావు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్టీఆర్ పదవులు ఆఫర్ చేసినా...మన స్నేహం ముఖ్యమ్కెంది. ఈ పదవులు ఎందుకు బ్రదర్ అని చెప్పి సున్నితంగా తిరస్కరించారు అక్కినేని. ఇంతటి అనుబంధం కలిగిన వీరిద్దరి మధ్య అన్నపూర్ణ స్టూడియోస్‌కి సంబంధించిన ఏడెకరాల స్థలం విషయంలో మళ్లీ మనస్పర్థలు ఏర్పడి దాదాపు ఏడేళ్లు దూరమయ్యారు. అలా దూరం కావడానికీ, తిరిగి తామిద్దరం దగ్గర కావడానికీ కూడా రామారావే కారణమని అక్కినేని చెప్పేవారు. తెలుగు సినిమాకి స్టార్‌డమ్ నేర్పిన ఈ మహానటు లిద్దరూ తమ మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఏనాడూ బహిరంగంగా ఒకరినొకరు నిందించు కోలేదు. చివరగా వీరిద్దరు ఒకే నెల (జనవరి)లో కన్నుమూసారు.

# నేపాల్ నిరసనలు ఓ వార్నింగ్ బెల్!



ఇటీవల నేపాల్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు ప్రజాస్వామ్య దేశాలకు ఒక వార్నింగ్ బెల్. శ్రీలంక, బంగ్లాదేశ్ తర్వాత ఇప్పుడు నేపాల్ అదే దారిలో పయనిస్తోంది. ప్రజాస్వామ్యం పేరు మీద ప్రజలకు న్యాయమైన, సమానతతో కూడిన జీవితాలను అందించలేనప్పుడు ఒక్కసారి పరిస్థితులు ఎంత దారుణంగా మారిపోతాయో.. ఈ దేశాల సంఘటనలు రుజువు చేస్తున్నాయి. చరిత్ర నుండి ప్రభుత్వాలు పాఠాలు నేర్చుకోవడం మరిచిపోతాయి. సాధారణ ప్రజల బలాలను తక్కువ అంచనా వేస్తాయి. తమకున్న పోలీసు, మిలిటరీ శక్తితో ఎలాంటి ఉద్యమాలనైనా నిరసనలనైనా అణచివేయ గలమని ధీమాతో ఉంటాయి.. అయితే పరిస్థితులు తాము రాసుకున్న సిలబస్‌కి భిన్నంగా కూడా ఉంటాయని, ప్రజలు అసంతృప్తికీ, కోపానికీ గురయ్యేటప్పుడు తమ విలాసవం తమైన భవనాలు ఎలా పేక మేడల్లాగా కూలిపోతాయో.. ఈరోజు నేపాల్ సంఘటనలు మరోసారి రుజువు చేస్తున్నాయి. నేపాల్ ఉద్రిక్తతలకు ప్రత్యక్ష కారణం సోషల్ మీడియా నిషేధం అని తెలుస్తుంది. సోషల్ మీడియా అనేది నేడు వినోదం పాత్ర నుండి బయటకు వచ్చి ప్రజలకు ఉపాధిని అందించే ఒక సాధనంగా కూడా మారింది. దాంతో పాటు ఏ దేశ పౌరుడికైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకోవడానికి ఒక స్పేస్ అందించింది. ఇంతకుముందు లేని ఒక కొత్త రకమైన వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించింది. సోషల్ మీడియాను నిషేధించడం అంటే మనిషికి బతకడానికి వర్చువల్ నేల లేకుండా చేయడమే. ప్రాథమిక హక్కుల్నీ, మాట్లాడే హక్కునీ, జీవించే హక్కునీ, అవతలి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయగలిగే హక్కునీ పూర్తిగా తెంచెయ్యడమే. ఏ దేశంలో అయినా సరే ఈ రకమైన చర్య చాలా విపత్కర పరిణామాలను తీసుకురావడం సర్వసాధారణం. దాంతో పాటు ఇప్పటికే నేపాల్ 20 శాతం నిరుద్యోగంతో సతమతమవుతోంది. యువత నేపాల్‌ని విడిచి ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్లాల్సి వస్తోంది. రాజరిక వ్యవస్థ అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది వేసి, తర్వాత రాజ్యాంగం రాసుకుని ఒక న్యాయమైన జీవితాన్ని ప్రజలకు అందించాలని అనుకున్నారు. తర్వాత వచ్చిన రాజకీయ నాయకులు, మంత్రులు రాసుకున్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజలకు న్యాయమైన జీవితాన్ని అందించకుండా విలాస వంతమైన జీవితాల్లో మునిగి పోవడం అక్కడి ప్రజలు చూస్తు న్నారు. కమ్యూనిస్టు, మావోయిస్టు సిద్ధాంతాలను అలవర్చుకున్న నాయకుల మీద కూడా ప్రజలకు విశ్వాసం లేదని తెలుస్తోంది. మనదేశంలో బడా కార్పొరేట్లు తమ పిల్లల వివాహాలను ఎంత పటాటోపంతో విలాసవంతంగా నిర్వహించారో గతంలో చూశాం. అక్కడ మంత్రులూ, నాయకు లూ, వారి కుటుంబాలూ ఇదే విలాసాలతో జీవించడం, అవి సోషల్ మీడియాలో కనిపించడం అక్కడ ప్రజలను మండి స్తూనే ఉంది. ఏ దేశాల్లో అయినా సరే ఒక ప్రత్యేక వర్గం విపరీతమైన విలాసాలు అనుభవిస్తూ, మరో మెజారిటీ వర్గం ఎల్లప్పుడూ కష్టాల కడలిలో పయనిస్తున్నప్పుడు ఆ దేశాల్లో అసంతృప్తి ఒక్కోసారి ఇలానే లావాలా పొంగుతుంది. నేపాల్ చరిత్రను చూస్తే కమ్యూనిస్టు మావోయిస్టు భావ జాలం కూడా ఈ నాయకులలో మిళితమై ఉంది. మరి అలాంటప్పుడు నాయకుల జీవనశైలి నిజంగానే బూర్జువా పంథాలో పడిందా అనేది ఇంకా అధ్యయనం చేయాల్సి ఉంది.

అయితే ఈ ఉద్రిక్తతలు నేపాల్‌లో ఒక మంచి మార్పుకు దారి తీస్తాయని ఆశ పడలేం. సుప్రీంకోర్టు మాజీ న్యాయాధీశురాలు సుశీల కర్కీ తాత్కాలికంగా దేశ ప్రధానిగా ఎన్ను కోవడం జరిగినప్పటికీ కూడా ఇంకా ఎంతో మార్పు జరగాల్సిన అవసరం ఉంది. జెన్ జెడ్ యువత ఆరంభించిన ఈ ఉద్రిక్తతల వెనుక సరైన నాయకత్వం, ప్రణాళిక లేదు. కేవలం రాజకీయ నాయకుల మీద కోపంతో చేసే విప్లవాలు శాశ్వతంగా విజయవంతం కావు. ఆఫీసులను ధ్వంసం చేయడం, పార్లమెంటుకి, సుప్రీంకోర్టుకీ నిప్పు పెట్టడం, అవసరమైన కాగితాలను తగలబెట్టడం ఇదంతా కూడా నేపాల్‌కు భవిష్యత్తులో మరో మంచి జీవితం లభిస్తుందని ఆశ కనుచూపు మేరలో కనిపించడం లేదు. అనుభవం, రాజకీయ చైతన్యం, ప్రగతిశీల భావాల ప్రభావం లేని యువత ఆరంభించిన ఈ ఉద్యమం ఒక ప్రత్యేక ప్రణాళిక ఉన్న ఉద్యమం కాదు. వ్యవస్థ మీద ఆవేశంతో మాత్రమే కొనసాగిన ఉద్యమం చాలా వేగంగానే చల్లారిపోతుంది. నేపాల్ ప్రజలకు ఇప్పుడు కొత్త రకం సమస్యలు కూడా ఉన్నాయి. ఇదే అదనుగా సైన్యం నేపాల్‌ని తన ఆధీనంలోకి తీసుకునే పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి. అలా కాకపోతే మయన్మార్ లాంటి పరిస్థితి నేపాల్‌కి పడుతుంది. అలానే రాజరిక వ్యవస్థ నిశ్శబ్దంగా చాప కింద నీరులాగా రాకుండా జాగ్రత్త పడాలి. అలానే కనీసం తాము రాసుకున్న రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన చేయగలిగే ప్రభుత్వాల అవసరం వీరికి ఉంది. ఉద్యమాలు హింసాత్మకంగా మారినంత మాత్రాన ఫలితాలు ప్రజా సమూహాలకు దొరికే పరిస్థితిలో ఉండకపోవచ్చు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణం ఒకే రకంగా ఉన్నప్పుడు అందులో మనుషులు అటు ఇటు మారతారు. మరలా అలాంటి నాయకుల చేతుల్లోకి నేపాల్ వెళ్లిపోయే రిస్క్ లేకపోలేదు. ప్రస్తుతం ఇలాటి జెన్ జెడ్‌లో కావాల్సింది ఆవేశం కాదు చైతన్యం. పౌరులు సరైన చైతన్యాన్ని అందుకొని తమ వర్గానికి ఏమి కావాలో స్పష్టంగా ప్రశ్నించగలిగే స్థాయికి వెళ్లేటప్పుడు వ్యవస్థలను కదిలించగలరు. అది దీర్ఘకాల ప్రణాళిక ద్వారా చేయాల్సిన పని. రెండు మూడు రోజుల్లో చేసే పనులు కావు ఇవి. కాబట్టి నేపాల్‌కి సరైన, న్యాయమైన జీవితం ఆయా ప్రజలకు కావాలీ అంటే ఈ రకమైన విధ్వంసం అలాంటి ప్రభుత్వాలను అందిస్తుందని ఆశ కనిపించడం లేదు.

## తల సైనిక్ క్యాంపు పూర్తి చేసుకున్న ఎస్.కె.బి.ఆర్ కళాశాల ఆర్మీ విద్యార్థి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** దేశ రక్షణ విభాగానికి సంబంధించి ఆర్మీ విభాగంలో నిర్వహించే తల సైనిక్ క్యాంప్ లో స్థానిక ఎస్.కె.బి.ఆర్.కళాశాలకు చెందిన ఎన్.సి.సి.విద్యార్థి పాల్గొని విజయవంతం గా శిక్షణ పూర్తి చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ వడలి సుబ్బారావు తెలిపారు.తమ కళాశాలలో బి.ఎస్.సి కంప్యూటర్ సైన్స్ మూడవ ఏడాది చదువుతున్న జావేద్ హుస్సేన్ న్యూ ఢిల్లీ లో ఈ నెలలో జరిగిన క్యాంప్ లో పాల్గొని విజయవంతం గా ఎంతో కష్టమైన శిక్షణను పూర్తి చేసుకోవడం గర్వకారణమన్నారు.కళాశాల ఎన్. సి.సి. ఆర్మీ అధికారి కెప్టెన్ డా.ఎ. వి.వి.శర్మ మాట్లాడుతూ తమ కళాశాలలోని ఆర్మీ విభాగంలో సీనియర్ అండర్ ఆఫీసర్ గా జావేద్ వ్యవహరిస్తున్నాడన్నారు.ఇలాఉండగా గత నెలలో జరిగిన అగ్నివీర్ ఎంపికలో కూడా తమ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారని శర్మ తెలిపారు.సైనిక్ క్యాంపులో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన జావేద్ ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు,డి.ఎస్.ఎన్. రాజు,పరిపాలనాధికారి ఎ. వెంకట పతి రాజు,ఎన్. సి.సి అధికారులు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పేద విద్యార్థిని చదువుకు కుంచే రమణారావు ఆర్థిక సాయం.




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం.పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఊర పేటకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని గంటి జానకి గోడి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.జానకి బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు ఆసక్తి కనపరిచింది. ఫిషరీస్ కోర్సు ప్రైవేటు కాలేజీలో చదవాలంటే రూ.1 లక్ష 60 వేలు ఫీజు చెల్లించాలి.తండ్రి అనారోగ్యంతో మృతిచెంది ఆర్థిక స్తోమత లేని జానకి కి తనకు ఇష్టమైన బి ఎస్ సి ఫిషరీస్ కోర్సును చదివించేందుకు రమణారావు ముందుకు వచ్చారు. నాలుగు సంవత్సరాలు బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు జానకికి ఇప్పటికే రెండు సంవత్సరాల కోర్సు చదివేందుకు రమణారావు ఆర్థిక సాయం అందించారు.మూడో సంవత్సరం ఫీజుగా రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో జానకికి రూ.30 వేలు చెక్కును గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, మణికంఠ,విప్పర్తి రమేష్,దాసు తదితరులు అందజేశారు. చదువుకునేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చి ఆర్థిక సాయం అందజేసిన రమణారావుకు ఈ సందర్భంగా జానకి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలకు నిరసన...

**మెడికల్ కాలేజ్ వద్ద నిరసనలో పాల్గొన్న చైర్ పర్సన్ రాణి...**



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణను నిరసిస్తూ అమలాపురం లో నిర్వహించిన నిరసన లో మండపేట నియోజకవర్గ వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.శుక్రవారం ఉదయం మండపేట నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు జిల్లా కేంద్రం అమలాపురం తరలి వెళ్లారు. చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం నిర్వహించారు. అమలాపురం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజి వద్ద కు శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి పాపారాయుడు,ఎంపిపి మెడిశెట్టి సత్యవేణి, వైసిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాసు, కౌన్సిలర్ లు మారిశెట్టి సత్యనారాయణ,నీలం దుర్గ,వైస్సార్సీపీ నాయకులు యరమాటి వెంకన్నబాబు, సాధనాల శివ భగవాన్,పలివేల సుధాకర్,సలాది వీరబాబు,కోళ్ల శ్రీను,బిళ్లకుర్తి అంజిబాబు,కొనాల చంద్రబోస్, పోతుల ప్రసాద్,పలివేల మధు,రాజేష్,పోతుల రాంబాబు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరణ చేయవొద్దు

**నిరసన చేపట్టిన వై సి పి నేతలు**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీ కరణ చేయాలన్న ఉద్దేశంతో ప్రణాళికలు సిద్ధం చేయడం పట్ల.నిరసనగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగ రువు.. సమనస గ్రామంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ వద్ద శుక్రవారం వైయస్సార్ సి పి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు భారీగా తరలి రవచ్చారు... ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీను తీసుకుని వస్తే, ఈ కూటమి ప్రభుత్వం కుట్రతో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు సిద్ధమవటం చాలా దారుణమని పేర్కొన్నారు... ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడం చాలా దారుణమని, దీని వల్ల సామాన్యులకు వైద్యం, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతాయని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్. చింతా అనురాధ వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా. విప్పర్తి వేణుగోపాల్. నియోజకవర్గాల కోఆర్డినేటర్లు పినిపే శ్రీకాంత్. గొల్లపల్లి సూర్యారావు. పిల్లి సూర్య ప్రకాష్. నాయకులు పొన్నాడ సతీష్. పితాని బాలకృష్ణ. పాముల రాజేశ్వరి దేవి. గన్నవరపు శ్రీనివాసరావు. చెల్లుబోయిన శ్రీనివాసరావు. గెద్దం సంపద రావు పందిరి శ్రీహరి. సంసాని బుల్లి నాని. చిట్టురి పెదబాబు. గుత్తుల చిరంజీవి. నాతి శ్రీనివాస్ కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు.నక్క చంద్ర శేఖర్. రాజులపూడి భాస్కరరావు. పొగాకు శ్రీను. తోరం గౌతం. సలాది సతీష్. పొనగల గణేష్. దొమ్మేటి రాము. రాజులపూడి మురళి. విత్తనాల ఇంద్ర శేఖర్.చింతా రామకృష్ణ. విత్తనాల మూర్తి.కముజు రమణ. చాట్ల రామారావు. ఉంద్రు బాబ్జి. ఇళ్ల శేషారావు. కొనుకు బాపూజీ.గుమ్మాల్ల సురేష్. తాడి సహదేవ్. జాన గణేష్. సరేళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలి

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**







**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 19:** సమాజాభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి బ్యాంకింగ్ సేవలు అందించడంలో అధికారుల సమన్వయంతో బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు బ్యాంకర్లతో సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి రివ్యూ కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎల్ డి ఎం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. రుణాల కల్పన లక్ష్యం పురోగతి పై బ్యాం కర్లు అధికారులతో సమీక్షిం చి రుణాలు అందిం చడం లో బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని కోరారు జిల్లా లోని అన్ని బ్యాంకు లకు నిర్దేశించిన పలు రకాల రుణ లక్ష్యాలు పథకాల ప్రగతి పై ఆయా బ్యాంకుల ప్రతినిధుల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జూన్ రెండవ త్రైమాసిక సమీక్ష లో ఆర్థిక లక్ష్యాలు మరియు క్రెడిట్ ప్రణాళికల అమలుపై క్షుణ్ణంగా సమీక్షించారు. తొలుతగా ఎల్డీఎం గత త్రైమాసిక సమావేశపు మినిట్స్ పై తీసుకున్న చర్యలను సభ్యులకి వివరించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో బ్యాంకర్లు అధికారులు మధ్య సమ న్వయం పెరిగి సమాజ అభివృద్ధి దిశగా బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న ప్రభుత్వ పథకాలను గ్రౌం డింగ్ చేస్తూ సమాజ ఆర్థిక ప్రగతికి తోడ్పడాల న్నారు. ఎస్ హెచ్ జి క్రెడిట్ లిమిటె డ్ పీఎంఈజీపి ఎం ఎస్ ఎం ఈ, ముద్ర స్టాండప్ ఇండి యా ఎఫ్ఎంఎంఈ జిల్లా పరిశ్రమల కేంద్రం పథకాలు వంటి పథకాలకు అర్హతలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలన్నారు. బ్యాంకులు ప్రభుత్వ శాఖల మధ్య పరస్పర సమన్వ యాన్ని పెంచు కుంటూ రుణాల కల్పనకు ఇరువురు సమిష్టిగా కృషి చేస్తూ నిర్దేశి త లక్ష్యాలను చేరుకొవాల న్నారు. వ్యవసాయం విద్య ఎం ఎస్ ఎం ఈ ప్రధానమం త్రి ఉపాధి కల్పన రుణాల మంజూరు ద్వారా క్రెడిట్ ప్రవాహాన్ని పెంచుతూ సమాజాభివృద్ధిలో కీలకం గా బ్యాంకులు మారాలన్నా రు. బ్యాంకు సదుపాయం ఆర్థిక సాధికారతకు పు నాదని రుణ ప్రక్రియలో నమ్మకం, స్పష్టత వేగాన్ని తీసుకుని రావాలన్నారు. క్రెడిట్ ప్లానింగ్ ద్వారా భవిష్యత్తు సమీక్షలను మరింత సమర్థవంతంగా చేయడానికి కార్యాచరణ సిద్ధపరచాలన్నారు సమా జంలో ఆర్థిక అక్షరాస్యత పెంపుదలకు కృషి చేయా లన్నారు. మొదటి త్రైమా స్కంలో వ్యవసా యానికి సంబంధించిన రుణాల కల్పనలోలో 34 శాతం పురోగతి, ఎంఎస్ఎమ్ఈ 41 శాతం ప్రధాన ప్రాధా న్యతా రంగాలకు 34%, వెరసి మొత్తం 38 శాతం ప్రగతిని సాధించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో బ్యాంకు రుణ బకాయిలు కేవలం (నిరర్థక ఆస్తులు) శాతం 2. 77 గా నమోదయిందని ఆయన వెల్లడించారు. స్థానిక జిల్లా ప్రజానీకానికి రుణభారం పై అవగాహన పెరగడంతో ఎన్పీఏలు శాతం బాగా తగ్గిందన్నారు వ్యవసాయం పశుసంవర్ధక విద్య పారి శ్రామిక రంగాలకు మరింత ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిం చాల్సిన అవసరం ఉంద న్నారు. ఎన్సీపీఐ మ్యాపింగ్ పూర్తిచేస్తూ దీపం 2 లబ్ధిదా రులకు తల్లికి వందనం లబ్ధిదారులకు పూర్తిస్థాయి లో రాయితీలు అందించాల ని సూచించారు. ఇకపై అధికారులు తమ పరిధి లోని ఏయే పథకాలు ఏ మేరకు బ్యాంకర్లు గ్రౌండింగ్ చేశారో పెండింగ్ లో పెట్టిన పథకాల వివరాలు నివేదిక లను బ్యాంకులవారీగా నివే దిస్తే వాటి ప్రకారం బ్యాంకు ల బ్రాంచ్ల వారిగా సమీక్షించి పురోగతికి సూచనలు చేస్తా మన్నారు సబ్సిడీ రుణాల ద్వారా ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలను ప్రోత్సహించి స్థానికంగా లభించే కొబ్బరి మత్స్య ఆక్వా రంగాల విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు బ్యాంకర్లు ముం దుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సముద్రపు నాచు పిఎం మత్స్యసంపద యోజన తదితర పథకాల ద్వారా ఆయా వర్గాల జీవ నోపాదుల మెరుగుదలకు బ్యాంకర్లు తోడ్పాటు అందిం చాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్లో అధికారుల లక్ష్యాలకు బ్యాంకర్లు గ్రౌండింగ్ కు చాలా వ్యత్యా సాలు ఉన్నాయని వీటిని సమతుల్యంగా నిర్వహిం చాల్సిన అవసరం ఉందని సూచించారు. రెగ్యులర్గా రుణాల రెన్యువల్ చేయడంతోపాటు కొత్త వారికి కూడా రుణాల కల్పనకు బ్యాంకర్లు ముం దుకు వచ్చి సమాజాభి వృద్ధిలో ఆర్థిక ప్రగతి దిశగా తమ వంతు సహకారం అందించాలన్నారు. నాబార్డ్ ద్వారా ఎన్నో శిక్షణలు ఆర్థిక ప్రోత్సాహకాలు ఉన్నాయని వాటిని ఆయా లక్షిత వర్గాల వారు అందిపుచ్చుకొని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలన్నారు. నాబార్డ్ జిల్లా ఓలిస్టిక్ ఇంప్రూవ్మెంట్ నిధి బుక్లెట్లు ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం కేశవ వర్మ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ కృష్ణమాచారి ఆర్బిఐ ఎల్డిఓ గిరిధర్ నాబార్డ్ డీడీఎం స్వామి నాయుడు అధికా రులు తదితరులు పాల్గొ న్నారు.

## దసరా ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోండి

**అమలాపురం టౌన్ సి ఐ వీరబాబు**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

రాబోయే అమలాపురం దసరా ఉత్సవాలను ఎటువంటి ఉద్రిక్తత లకు లోను కాకుండా శాంతిగా జరుపుకోవాలని అమలాపురం పట్టణ సీఐ వీరబాబు అన్నారు. గండు వీధి శేష శయన ఉత్సవ కమిటీ చెడి తాళింకానకు హాజరైన సీఐ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్ ఐ లు కోశోర్ బాబు, శ్రీనివాస్, ఉత్సవ కమిటీ పెద్దలు, నాయకులు మామిడిపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 29 వ నేషనల్ ఓపెన్ కరాటే

**ఛాంపియన్ షిప్ -2025 లో సాయి కరాటే క్లాస్సేస్ విద్యార్థులు ప్రతిభ**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** 29 వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 విక్టరీ షాటోకెన్ కరాటే, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విక్టరీ స్కూల్స్ అఫ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన కరాటే పోటీల్లో సాయి కరాటే క్లాస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీరు ఇటీవల 14 వ తేది ఆదివారం నాడు బొమ్మక్ బాలయ్య గార్డెన్స్ హేమా నగర్, ఉప్పల్, హైదరాబాద్ లో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ లో హర్ష మణికంఠ గోల్డ్ మెడల్,డి. వి.హవన్ గోల్డ్ మెడల్,రాన్ష్ సిల్వర్ మెడల్,రామ్ చరణ్ బ్రాంజ్ మెడల్ ను కటాస్ విభాగం లో విజయం సాధించారు. అమలాపురం ఎర్ర వంతెన దగ్గర లో ఉన్న ది అమలాపురం జూనియర్ ఇంటర్ అండ్ డిగ్రీ కాలేజ్ లో ఉన్న సాయి స్కూల్ అఫ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అండ్ కరాటే క్లాస్సేస్ ఫౌండర్ దేశంశెట్టి సాయిబాబు దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ దేశంశెట్టి సాయిబాబు వీరికి అభినందనలుతెలియ జేయడం జరిగింది.కరాటే మాస్టర్ సాయి మాట్లాడు తూ కటాస్ లో వీరు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు అని తెలిపారు.

## సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేసిన లేఖర్లు.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దస్తావేజు లేఖర్ల పెన్డౌన్ నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి కు వివిధ డిమాండ్ ల తో కూడిన వినతి పత్రం అందజేశారు.ప్రైమ్ 2.0లో రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ లో క్రయ, విక్రయ దారుల డేటా సబ్ మీట్ లో ఓటీపీల్లో వస్తున్న ఇబందులను తెలిపారు. ఆన్లైన్ సబ్ మీట్ లో ఓటీపీ తో సంబంధం లేకుండా మాన్యువల్ గా చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆధార్ ఓటీపీ లు రాక క్రయ విక్రయ దారులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పలువురు లేఖర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో దస్తావేజు లేఖర్ల సంఘ గౌరవ అధ్యకక్షులుగా గుంటు ఫణిప్రసాద్, ప్రెసిడెంట్ జిన్నూరి సురేష్, వెణుతురుపల్లి సుబ్బు, పందిరి హరి, గుమ్మళ్ళ నరేష్, దుర్గేష్, దస్తావేజు లేఖర్ల కన్వినర్ మట్టపర్తి రాము, కడలి సత్యనారాయణ, సిహెచ్ వెంకట రామయ్య, వీరవల్లి పాలెం భూషణం, బొర్రా వెంకటేశ్వర రావు, యల్లమిల్లి బుజ్జి, పృథ్వి శ్రీను,సిరిపల్లె మూర్తి, గుప్పి,సుబ్బయ్య, కె మహేష్, చిన్ని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

## అమలాపురం అభివృద్ధి కొరకు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన ఎమ్మెల్యే ఆనందరావు.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం అభివృద్ధి కొరకు సహకరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు.ఈ మేరకు శుక్రవారం ఆయన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వివరాలు అందజేశారు.అమలాపురం పట్టణంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని, ఇప్పటివరకు ట్రాఫిక్ నియంత్రణ కోసం రెండు వంతెనలు నిర్మించబడినప్పటికీ, సమస్యను అధిగమించేందుకు మరో ఆరు వంతెనలు నిర్మించడం అత్యవసరమని ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైన నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఆయన ఉప ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకరిస్తాం

**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 19:** ఉద్యోగుల విధులు నిర్వ హణ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుం దని జిల్లా జాయింట్ టీ నిషా%శీ%తి రెవెన్యూ పౌర సరఫరాల ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఛాంబర్ నందు నిర్వహిం చిన రెవెన్యూ కేర్ ఓపెన్ హౌస్ గ్రీవెన్స్ లో సుమారు 6 మంది ఉద్యోగులు తమ తమ సమస్యలను జాయిం ట్ కలెక్టర్ వారికి వ్రాత పూ ర్వకంగా అందించారు వీటి లో ప్రధానంగా ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించాలని సమయపాలన లేని ఒ త్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని కార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహిం చడం, సెలవులు, పండుగ మరియు ఆదివారాలలో బలవంత%శీ%గా విధులు చేస్తున్నారన్నారు.



గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ ఆరు సంవ త్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి ఎ ఎ ఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరా రన్నారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవు తున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ ను జూనియ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలనీ అభ్యర్థించారన్నారు.. అన్నీ విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల్ల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలనీ కోరారన్నారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు స్టేషన్ సీనియారిటీ ఆధా రంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పై సమస్యల పై తీవ్ర మనోవేదనకు గురి కావడం జరుగుతుందని దీనికి పరిష్కార మార్గం చూపాలని కోరారు. వీఆర్ఏలు ప్రమోషన్ ఇవ్వాలని ఒక బిఎల్ఓ ఎన్నికల నిర్వహణ సంబంధించి పారితోషం ఇవ్వలేదని ఇప్పించాలని కోరారు. 2022 లో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన వాహనాల ఎందన ఖర్చులు రూ 1,40,000 బకాయిని వీఆర్వో తిరిగి ఇప్పించాలని కోరారు. మరొక డీసీఎంఎస్ కాంట్రాక్టు ఉద్యోగి తమ సర్వీసులు ఏడాది పాటు పొడిగించాలని కోరారు.

# కువైట్ బాధితురాలను స్వగ్రామానికి తీసుకువచ్చిన కే సీ ఎమ్

నోడల్ అధికారి కే మాధవి





**అమలాపురం, జిల్లా ప్రతినిధి,విశ్వం వాయిస్ న్యూస్,సెప్టెంబర్ 19:** కువైట్ దేశం నందు నకిలీ ఏజెంట్ చేతిలో మోసపో యి రెండు నెలల 20 రోజులు పాటు తీవ్ర పని ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు పడుతూ అటు పనిచేయ లేక ఇటు ఇండియాకు రావడానికి అవ కాశం లేక కువైట్ దేశంలో చిక్కు కున్న మామిడి కుదురు మండలం ముత్యాలపాలెం గ్రామానికి చెందిన కొండేపూడి శ్రీదేవి ను సురక్షితంగా తన స్వగృ హానికి చేర్చడం జరిగిందని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కే మాధవి శుక్రవారం తెలియ జేశారు.కువైట్ దేశంలో ఒక నకిలీ ఏజెంట్ ద్వారా మోస పోయి ఇబ్బందులు పడు తోందని సరైన ఆహారం కూడా అక్కడ యజమాని నుండి లభించడం లేదని తన భర్త అయిన కొండే పూడి శ్రీనివాసరావు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఆశ్రయించగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ కెసిఎం బృందాన్ని ఆమె స్వదేశానికి రావడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించగా ఆదేశాలు అందుకున్నటు వంటి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం వెంటనే ప్రవాస భారతీయ సహాయ క కేంద్రం మరియు విదేశీ రాయబార కార్యాలయాల కు మెయిల్ రూపంలో విషయాన్ని తెలియజేయగా వెంటనే స్పందించినటు వంటి రాయబార కార్యాల యం ఆమెను హుటాహుటి న ఇండియాకు పంపించడా నికి ప్రయత్నాలు చేసి ఆమె ను వెంటనే ఇండియాకి పంపించడం జరిగిందని, స్వదేశానికి క్షేమంగా తిరిగి చేరుకుందని కే సి ఏం సమ న్వయకర్త గోళ్ళ రమేష్ తెలిపారు స్వదేశానికి వచ్చిన తన భార్యతో కలిసి కొండేపూడి శ్రీనివాసరావు జిల్లా రెవెన్యూ అధికారిని కే మాధవిని కలిసి కృతజ్ఞత లు తెలియజేశారు మేము సహాయం కోసం వచ్చిన వెంటనే స్పందించి మాకు సహాయం చేసినటు వంటి జిల్లా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశా రు. కువైట్ దేశంలో కొండే పూడి శ్రీదేవి ఏ విధంగా ఇబ్బందులు పడిందో అక్కడ ఆహారం దొరకక ఆమె ఎదుర్కొన్న అన్ని ఇబ్బందులు డిఆర్ఓ కే మాధవికి వివరించారు. డిఆర్ఓ కే మాధవి నోడల్ ఆఫీసర్ కోనసీమ సెంటర్ మైగ్రేషన్ మాట్లాడుతూ జిల్లాలో సరైన ఉపాధి అవకాశాలు లభించక ఎవరైనా విదేశాలకు వెళ్లి ఉద్యోగం చేసి కుటుంబాలను పోషించుకోదలచిన వారు ఖచ్చితంగా కేసీఎం సెంటర్ని సంప్రదిస్తే చట్ట బద్ధత కలిగిన ఏజెంట్ల ద్వారా వెళ్లేందుకు మార్గ నిర్దేశం చేస్తూ చట్టబద్ధ%శీ% మాత్రమే వెళ్ళడానికి ప్రయత్నం చేయాలని అందుకు అన్ని విధాల కేసీఎం కేంద్రం తగిన సహకారం అందిస్తుందని హితవు పలికారు. వెంటనే స్పందించి సహకరించిన కేసీఎం బృందాన్ని డిఆర్వో కే మాధవి జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల అభినందించారు.


# ఉన్నత విద్యలో, ఉత్తమ ప్రణాళికలతో ముందుకు సాగాలి

వివిఎస్ఆర్ రూరల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

తరగతి విద్యతో పాటు, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

జీవితాన్ని నిర్ణయించే దశలో ముందుచూపు తప్పనిసరి

విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎంపీడీవో కీర్తి స్పందన




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం లో గల వి.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.అచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సీనియర్ విద్యార్థులు వేడుకలను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయవరం మండల ఎంపీడీవో కీర్తి స్పందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో డిగ్రీ అనేది కీలక దశ అని ఈ సమయంలోనే తరగతి విద్యతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం కావడం ప్రతీ విద్యార్థి లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ చదువులో, కెరియర్ లో ముందుకు సాగితే మంచి అవకాశాలు దక్కించుకోవచ్చని వివరించారు. యువతలో ఉన్న ప్రతిభను సరిగా వినియోగిస్తే, భవిష్యత్తులో మంచి నాయకత్వ స్థానాల్లో నిలబడగలరని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్, విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ గౌరవ అకాడమిక్ అడ్వైజర్ డా. మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రాముఖ్యమైన డిగ్రీ విద్యను కేవలం సర్టిఫికెట్ కొరకే కాక, సామర్థ్యం మెరుగు పరుచుకునేందుకు వినియోగించుకుంటూ, కష్టపడి చదివిన వారికి తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ మల్లిడి శేషవేణి మాట్లాడుతూ స్త్రీలకు విద్య అత్యంత అవసరమని, స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యే వారి శక్తికి మూలమని ఆమె పేర్కొన్నారు. కళాశాలలో డిగ్రీతో పాటు మొదటి సంవత్సరం నుండే వివిధ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, డిగ్రీ పూర్తయ్యేసరికి ప్రతి ఒక్కరికీ ఉద్యోగం వచ్చేలా మార్గదర్శనం చేయడం తమ లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. త్రివేణి, వివిఎస్ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ పోటీ పరీక్షల ఇన్‌చార్జ్ టి. సుబ్బిరెడ్డి , కె.వి.వి.ఎస్. శర్మ, విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్, ప్రిన్సిపాల్, తదితర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలి






**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 19:** భూ పరిపాలన నీటి తీరువా వసూళ్లు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ అంశాలలో నిబద్ధతతో అంకితభావం గా పనిచేసి ప్రజలకు డిజిటల్ ఆధారిత సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు తాసిల్దార్లు ఉప తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వ హించి పలు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 55 ప్రకారం రాకపోకలకు ఇబ్బందులు, అభ్యం తరాలు లేనిచోట్ల ప్రాముఖ్యత కలిగిన నాయకులు దేవుళ్ళ విగ్రహాలు ఉండేలా చూడాలన్నారు. గ్రామస్తుల సెంటిమెంట్ దృష్ట్యా గ్రామ పంచాయతీలు విగ్రహ ప్రతిష్టకు అనుమతులు ఇచ్చి నప్పటికీ అభ్యంత రాలు లేనిచోట మాత్రమే జీవో ప్రకారం విగ్రహాలు ప్రతిష్ఠించాలన్నారు. పీస్ కమిటీ సమావేశాలు ప్రతినెల రెండో శుక్రవారం నిర్వహించాలన్నారు ఆక్వా రిజిస్ట్రేషన్లు పర్యవేక్షించాల న్నారు. కోస్టల్ రీజన్ జోన్ అథారిటీ తదితర చట్టాలు ప్రకారం చెరువులు ఉండా లన్నారు. నానో యూరియా వినియోగంపై రైతాంగంలో అవగాహన పెంపొందించి రసాయని ఎరువుల వినియో గాన్ని తగ్గించి భూసా రాన్ని కాపాడుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. కాలువ గట్ల వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగిం చాలని భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా ముం దస్తు నియంత్రణ జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యా అవకాశాలు, రిజర్వేషన్లు లభించాలంటే విద్యార్థులు, ప్రజలు తప్పనిసరిగా తమ కుల ధ్రువీకరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో క్షేత్రస్థాయిలో విచారించి పత్రాలు అందిం చాలన్నారు మానవ వనరులను సర్దు బాటు చేసుకుంటూ సకాలంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాల న్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా తరగతి విద్యార్థుల కోసం ధ్రువీకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సంబంధిత క్విజ్‌లు, ఆసక్తిక రమైన ప్రశ్నలతో ప్రభుత్వ శాఖల్లో అవగాహన పెంచే కార్యక్ర మాలు నిర్వహించాల న్నా రు క్విజ్‌లు రెవెన్యూ ఇతర ఆదాయ వనరులు, పన్ను లు, ప్రభుత్వ ఖర్చుల గురించి ఉద్యోగులకు అవగాహన పెంపొందుతుం దన్నారు. రెవెన్యూ శాఖ ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ స్పోర్ట్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగు లు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేందుకు పోటీతత్వం అలవర్చుకునేందుకు ఉద్యో గులు ఆరోగ్యంగా ఉండేందుకు, బృందం స్ఫూర్తిని పెంచేందుకు ఇలా క్రీడలు నిర్వహించడం అలవాటుగా మారుతోంద న్నారు. ఉద్యోగులలో క్రీడా స్ఫూర్తిని రగిలించి క్రీడా అభి వృద్ధికి, మౌలిక వసతుల పెరుగుదలకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు చేరువుగా సేవలు అందిస్తూ ప్రజా మన్ననలను పొందాలన్నారు.ఉద్యోగుల పనితీరు, ప్రయోజనం, సమాజ వికా సానికి క్విజ్లులు క్రీడలు దో హదపడతాయన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ లు పి శ్రీకర్ డి అఖిల తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఆరోగ్యమే సమాజానికి రక్ష...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం రెండవ వార్డులో జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ రమ్యలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డ్ కౌన్సిలర్లు చిట్టూరి సతీష్,యరమాటి గంగరాజు,మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మహిళ బాగుంటేనే ఇల్లు సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఈ వైద్య శిబిరాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళలు ఆరోగ్యం విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను వైద్యురాలు రమ్యలక్ష్మి మహిళలకు తెలిపారు. పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, క్షయవ్యాధి వంటి ప్రధాన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలతో పాటు మానసిక ఆరోగ్య సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మాతా శిశు సేవలు, పోషకాహార సూచనలు అందించారు. ఈ సందర్భంగా వైద్యురాలు రమ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తాము అందుబాటులో ఉంటామని చెప్పారు. ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు చిన్నపాటి సమస్యను కూడా అశ్రద్ధ చేయరాదన్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. రక్తపోటు, మధుమేహం, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, రీప్రొడక్టివ్ హెల్త్, గర్భాశయ సంబంధిత వ్యాధులను తొలి దశలోనే గుర్తించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, కుటుంబాల బలపరిచే దిశగా వైద్యసేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రతీ వార్డులోను అక్టోబర్ రెండు వరకూ ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా వార్డుల్లో జరిగే ఈ శిబిరాలకు మహిళలు హాజరై ఆరోగ్య పరీక్షలు పొంది ఉచితంగా మందులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సంధ్యారాణి, హెల్త్ సూపర్వైజర్ ఎన్ అనంతలక్ష్మి, ఏఎన్ఎం కే లక్ష్మి, టీ బీ హెచ్ వీ కే పావని, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలు రెవెన్యూ వసూళ్లు పై దృష్టి సారించాలీ

మున్సిపల్ రీజినల్ డైరెక్టర్..



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** పురపాలక సంఘాలు బలోపేతానికి రెవెన్యూ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాజమహేంద్రవరం మునిసిపల్ రీజినల్ డైరెక్టర్ ( ఆర్డి) సి హెచ్ నాగ నర్సింహారావు అన్నారు. మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లోని పది మునిసిపల్ కమీషనర్ , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని మున్సిపల్ ఆస్తి పన్నులు, పాత బకాయిలు వసూలు చేయాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి వంద శాతం పన్నులు వసూలు చేయాలని పేర్కొన్నారు. అలాగే పట్టణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశం లో మండపేట పురపాలక సంఘం కమిషనర్ టి.వి. రంగారావు, రామచంద్రపురం కమీషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు,అమలాపురం కమీషనర్ వి. నిర్మల్ కుమార్,ముమ్మిడివరం కమీషనర్ పి. రవి వర్మ, తుని మేనేజర్ కె. శంకర రావు,పిఠాపురం కమీషనర్ యన్. కనకారావు, ఏలేశ్వరం కమీషనర్ పి. సూర్యప్రకాశ్ రావు,గొల్లప్రోలు కమీషనర్ యన్. కనకారావు,సామర్లకోట కమీషనర్ ఏ. శ్రీవిద్య, పెద్దాపురం కె. శ్రీకాంత్ రెడ్డి లు పలు అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఆయా పురపాలక సంఘాల రెవెన్యూ వసూళ్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్వేలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ వసూళ్ల పురోగతికి సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ భీమరాజు రవి కిరణ్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు , రెవెన్యూ ఆఫీసరు జె.వి.యస్.శాస్త్రి , టౌన్ ప్లానింగ్ ఆఫీసరు కె. శ్రీ రమ్య అర్ ఐ అందే శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం

## నిర్వహించిల రాహుల్ మీనా




**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 19** జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలో గల పరిస్థితులు, బౌగోళికల ప్రదేశాల గురించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్ లు, వారు పనిచేయుచున్న కాలపరిమితి, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు మరియు కేసులు ఎక్కువగా నమోదు అయ్యే ప్రాంతాల వివరాలు గురించి సంబంధించి అధికారులతో జిల్లా ఎస్పీ చర్చించారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి నిరంతరం అప్రమత్తంగా ఉండి, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తించాలన్నారు. మహిళ ల కు సంబంధించిన కేసులలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, శక్తి యాప్ వినియోగం, మాదక ద్రవ్యాలపై మరియు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలిగేల అవేర్నెస్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, కోడిపందాలు వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటూ, ఎవరైనా వాటిని నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చెడు నడతగల వ్యక్తులపై నిఘా వుంచాలని వారి యొక్క కదలికలను, దైనందిన జీవన విధానాన్ని, వారు చేసే పనులను పరిశీలించి, ఏవైనా అనుమానిత చర్యలు ఉంటే వెంటనే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అందిపుచ్చుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడంతో పాటు, గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలనలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించి, చట్టపరిధిలో వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. ఒకే సమస్య పునరావృతం కాకుండా చట్టపరిధిలో సరైన పరిష్కారాన్ని చూపించాలని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, అక్కడ వైరల్ అయ్యే సమాచారం నిజనిజాల ప్రకారమే ఉండేలా చూడాలని, అలాగే పోలీస్ అధికారులు విధులు నిర్వర్తించే తీరు ప్రజల్లో నమ్మకం కలిగించేలా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును సమీక్షించాలని, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. విధి నిర్వహణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి తగిన పరిష్కారాన్ని పొందాలన్నారు. రానున్న దసరా పండుగకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ డిఎస్పిలు, సిఐలు పాల్గొన్నారు.




# న్యాయవాదులకు ఆరోగ్య బీమా కార్డులు మంజూరు చెయ్యాలి

బార్ అసోసియేషన్ ఎదుట నిరసన

న్యాయవాదుల డెత్‌బెన్ఫిట్ ఫండ్‌ను రూ.10లక్షలకు పెంచాలి.

ఐ.ఎల్.ఏ.డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరం బార్ అసోసియేన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐ.ఎల్.ఏ. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.ఫృద్వీరాజు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు పరిష్కారించడంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర బార్ కౌన్సిల్ విఫలమైందని ఆరోపించారు. న్యాయవాదుల డెత్‌బెన్ఫిట్ ఫండ్‌ను రూ.10 లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్ళపాటు నెలకు రూ.పదివేలు స్టైఫండ్ ఇవ్వాలని, న్యాయవాదుల కు




రూ.10లక్షలు ఆరోగ్య బీమాకార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అల్లంపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పెల్లూరి రమేష్ మాట్లాడుతూ మరణించిన న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయాలని, న్యాయవాదుల పై జరుగుతున్న దాడులపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఐఎల్ఏ రాజమహేంద్రవరం బార్ అధ్యక్షులు కొత్తూరి ఆనందకుమార్ మాట్లాడుతూ నోటరీ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, అర్హులైన న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పరమట గణేశ్వరరావు, మర్రి బాబ్జి,రావుల సంగమేశ్వరరావు, పి.వెంకటలక్ష్మి, సురేఖ, ఆదిలక్ష్మి,యార్లగడ్డ అశోక్‌కుమార్,బసవ కుమార్, వి.చిట్టిబాబు, కె.వి.ప్రసాద్, శ్రీధర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఛలో మెడికల్ కాలేజీ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

- ప్రభుత్వ కాలేజీలను ప్రయివేటు పరం చేయడం దారుణం
- మాజీ ఎంపీ భరత్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు
-చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి, జై జగన్ అంటూ నినాదాలు..
- పార్టీ శ్రేణులతో కల్సి భైఠాయింపు,
- చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని భరత్ విమర్శ
- చంద్రబాబు హయాంలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా రాలేదు
- 17ప్రభుత్వ కాలేజీలను జగన్ తీసుకు రావడం సువర్ణాధ్యాయం
- మరి మెడికల్ కాలేజీ పూర్తకాలేదని చంద్రబాబు ఎలా అంటారు
- పిపిపి విధానం నిరసిస్తూ ఎంత దూరం అయినా వెళ్లి అడ్డుకుంటాం
- పేదల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీని కూడా ఆపేస్తారా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నాలుగవ సారి ముఖ్యమంత్రి, 40ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు హయాంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకు రాలేదని మాజీ పార్లమెంట్ సభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. జగన్ హయాంలో తెచ్చిన 17మెడికల్ కాలేజీలు తెస్తే, వాటిని ప్రయివేటు పరం చేయడం దారుణమని అన్నారు. వైసిపి హయాంలో తెచ్చిన 17మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతొ ప్రైవేటు పరం చేయాలని చంద్రబాబు చూస్తున్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఛలో మెడికల్ కాలేజీ పేరిట శుక్రవారం నాడు ఉదయం క్వారీ మార్కెట్ సెంటర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్లమెంట్ భవన్ వద్ద నుండి మెడికల్ కాలేజి వరకు శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని భరత్ ప్రకటించిన సంగతి తెల్సిందే.

అయితే ముందుగానే పోలీసులు భరత్ నివాసానికి చేరుకొని అడ్డగించారు. అప్పటికే చేరుకున్న చందన నాగేశ్వర్, ఇతర నాయకులు, పార్టీ శ్రేణులతో కల్సి భరత్ ముందుకు కదిలే ప్రయత్నం చేసారు. వెళ్ళడానికి వీలులేదని, అనుమతి లేదని పోలీసులు స్పష్టంచేయడంతో చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి, జై జగన్ అంటూ పార్టీ శ్రేణులతో కల్సి భరత్ నినాదించారు. శాంతియుత ర్యాలీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అక్కడే బైఠాయించడంతో పోలీసులు బలవంతంగా లాగేసి, లోపలకు వెళ్లిపోవాలని అన్నారు. దీంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ కాలేజీ ఉందికదా, పరీక్షలు రాస్తున్నారు కదా, కాలేజీ లేకుండా పరీక్షలు ఎలా రాస్తున్నారు అంటూ వైసీపీ శ్రేణులు ప్రశ్నిస్తూ, ఆ కాలేజీని చూడ్డానికి వెళు



తుంటే అడ్డుకోవడం తగదన్నారు. ఈనేపథ్యంలో భరత్ మీడియా తో మాట్లాడుతూ ఈవిధంగా అడ్డుకోవడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకురావడం చరిత్రలో సువర్ణధ్యాయమన్నారు. అయితే వీటిని చంద్రబాబు ప్రయివేటు పరం చేస్తున్నారని విమర్శించారు. కోవిడ్ సమయంలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఇన్నోవేలమంది ప్రాణాలు కాపాడిందని భరత్ ప్రస్తావించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అనేది పేదప్రజలకు ఒక వరమన్నారు. దీన్ని కాలరాయడం దారుణమన్నారు. పైగా ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటున్నారని ఆయన అన్నారు. అంచనా ప్రకారం 8, 300కోట్ల రూపాయలు అంటున్నారు కదా, ఈ 16నెలల్లో 2లక్షల కోట్ల రూపాయల అప్పుచేసినపుడు, అందులో కనీసం 3శాతం ఇందుకోసం వాడితే, ఈపాటికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తయ్యేవి కదా అని భరత్ ప్రశ్నించారు. ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తికాలేదని చంద్రబాబుఅంటున్నారని, అయితే విద్యార్ధుల పరీక్షలు జరుగుతున్నందున వారికి ఆటంకం కలుగుతుందని, అందుకే కాలేజీ వద్దకు వెళ్లోద్దని పోలీసులు నోటీసులో పేర్కొన్నారని ఆయన నోటీసు చూపించారు. మరి ఎవరు అబద్ధం ఆడినట్టు అని ఆయన ప్రశ్నించారు. ఒకపక్క సెకండ్ అకడమిక్ ఇయర్ జరుగుతుంటే ఇంకా అబద్ధాలు ఎందుకన్నారు. కేంద్రంలో తెలుగుదేశం మద్దతు వల్లే కదా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మీకు కావల్సిన డిమాండ్లు నెరవేర్చుకుని, ఆర్ధిక లోటు పూడ్చుకోవాలి కదా అని భరత్ అన్నారు. మీ మద్దతు లేకుంటే కేంద్ర ప్రభుత్వం పడిపోతుంది కదా , అలాంటపుడు డిమాండ్ చేసి రాష్ట్రానికి నిధులు తీసుకు రాకుండా ప్రయివేటు పరం చేసి, ఎకరం రూపాయికి అమ్మే కార్యక్రమం చేయడం దారుణమన్నారు. విశాఖలో అద్భుత స్థలాన్ని లూలూకి షాపింగ్ కాంప్లెక్స్ ఎలా ఇస్తారన్నారు. దారుణంగా ఆంధ్రప్రదేశ్ ని అమ్మేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయని భరత్ ఆవేదన వ్యక్తంచేసారు.

పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఇవ్వడాన్ని ఎంతదూరం వెళ్ళైయినా సరే, చేయకుండా అడ్డుకుంటామని భరత్ అన్నారు. ఒకవేళ పిపిపి ద్వారా చేస్తే, రేపు మా ప్రభుత్వం వస్తే, రద్దుచేస్తామన్నారు. పేదప్రజలకు వైద్యం అందకుండా, వాళ్ళను చదువుకోనివ్వకుండా చేయడం దారుణామన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా దాన్ని కూడా అడ్డుకునే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఒకపక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తూ, మరోపక్క ఆరోగ్యశ్రీ కొనసాగకుండా చేస్తున్నారని , మరి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేదల పరిస్థితి ఏమిటని భరత్ నిలదీశారు. పిపిపి విధానం రద్దుచేయాలని, ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించి, వైద్యం కొనసాగేలా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.

## రిజిస్ట్రేషన్లలో 2.0 ఓటిపి పద్ధతి తొలగించాలి భీమరాజు.


దస్తావేజు లేఖలు,కక్షిదారులు నిరసన.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రిజిస్ట్రేషన్ వ్యవస్థలో 2.0 ఓటిపి పద్ధతి తొలగించాలని కోరుకొండ మండల దస్తావేజు లేఖర్లు, కక్షిదారులు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 విధానం ద్వారా రిజిస్ట్రేషన్లలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దస్తావేజు లేఖర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘ అధ్యక్షులు పెదపాటి భీమరాజు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ విధానంలో కక్షిదారుల పోన్ కి ఓటీపీల విధానం వల్ల సైబర్ నేరగాళ్లు ఓటీపీలు పంపిస్తున్నారేమోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నరన్నారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు పెన్ డౌన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. అనంతరం సబ్ రిజిస్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జత్తుల నరసింహారావు, మంచాల కృపానందం, అనదాను శ్రీను, జాజుల రాజా, తక్కిళ్లపాటి శ్రీనువాసరావు, పడాల నాగేశ్వరరావు, మేడిపూడి గంగాధర్, రైతులు, కక్షిదాలు తధితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1నుంచి రాజమండ్రి తిరుపతి విమాన సర్వీసు.

ఏపిడి ఎన్ కె శ్రీకాంత్.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాజమండ్రి విమానాశ్రయం నుంచి దేశంలోని ప్రధాన నగరాలకు ఇప్పటికే నడుస్తున్న విమాన సర్వీసులకు తోడు, త్వరలో తిరుపతికి కూడా నేరుగా విమాన సర్వీసులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషి ఫలితంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి రాజమండ్రి%-%తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం అవుతున్నట్టు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎన్ కె శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. .వారానికి మూడు రోజులు ఈ సర్వీసు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఏటీఆర్ 72 విమానం తిరుపతి నుంచి ఉదయం 7.40 గంటలకు బయలుదేరి రాజమండ్రి ఉదయం 9.25కి చేరుతుందన్నారు. తిరిగి రాజమండ్రి నుంచి ఉదయం 9.50 గంటలకు బయలుదేరి ఉదయం11.15కి తిరుపతి చేరుకుంటుంది. ఈ సర్వీసు ప్రారంభానికి కావాల్సిన ఏర్పాట్ల కోసం ఎయిర్‌లైన్స్ బృందం త్వరలో రాజమండ్రి విమానాశ్రయానికి రానున్నదని శ్రీకాంత్ వెల్లడించారు.

## వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా ముదునూరి వెంకటపతి రాజు

– చైర్మన్ కు అభినందనలు తెలిపిన టిడిపి నేతలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సిఫార్సు మేరకు ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకటపతి రాజు (గబ్బర్ సింగ్) నియమించబడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే సత్యానందరావు ఆలయ అభివృద్ధిపై శ్రద్ధ వహించారు.భక్తుల సౌకర్యార్థం అనేక నిర్ణయాలు తీసుకున్నారు. మార్పులు చేపట్టారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆలయం మరింత అభివృద్ధి చెందింది. భక్తుల తాకిడి పెరిగింది.వాడపల్లి క్షేత్రం వేగంగా దినదిన అభివృద్ధి చెందడం దేవస్థాన పాలకమండలి నియామకం కొంచెం ఆలస్యం కావడం తో చైర్మన్ నియమాకంపై భిన్న కథనాలు వెలువడ్డాయి. కొంతమంది కావాలని గందరగోళం సృష్టించడానికి అన్నట్లు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడారు.చివరకు ఎమ్మెల్యే సత్యానందరావు సిఫార్సు చేసిన వెంకటపతి రాజుకు పదవి వరించడంతో నిన్న రాత్రి నుండి నియోజకవర్గంలో సందడి నెలకొంది.ఆత్రేయపురం మండలంలో సత్యానందరావుకు వెన్ను దన్నుగా నిలుస్తున్న వెంకటపతి రాజు కు పదవి వరించడం తో అందరికీ ఆనందంగా ఉంది.ఈ సందర్భంగా కొత్తపేట రావులపాలెం మండలం ముఖ్య నాయకులు ముత్యాల బాబ్జి కంఠంశెట్టి శ్రీనువాసు రావు గుబ్బల మూర్తి గుత్తుల రాంబాబు కాసా సాగర్ పల్లి ఏసు గలిశెట్టి వీరేష్ మాస బత్తుల ఆనందరావు కోట వెంకటేశ్వరరావు పసుపులేటి రాధాకృష్ణ బొంతు రాంబాబు తదితరులు దేవస్థానం చైర్మన్ గా నియమితులైన ముదునూరి వెంకటపతి రాజు స్వగృహం ఆత్రేయపురం వెళ్లి అభినందనలు తెలియజేశారు.

## స్కూలుకు కంప్యూటర్, ప్రింటరు అందచేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గౌతమ ఘాట్ లోని రాజమండ్రి వర్తకుల స్వచ్చంద సేవా సంస్థ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ.52 వేలు విలువ చేసే కంప్యూటర్,వైర్ లెస్ ప్రింటరును లాలాచెరువులోని జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎల్.వి.రమేష్ కు ట్రస్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్ చేతుల మీదుగా శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు మద్దుల మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శి యలమర్తి వెంకటేశ్వరరావు,మండవిల్లి వెంకటరాజు(రాజా) సత్యవరపు గోపాలకృష్ణ ఎస్.సీతారామాంజనేయులు పాల్గొన్నారని గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.

## మల్లయ్యపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ‘స్వస్థ్ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్’ ప్రారంభం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కాతేరు,ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన మహిళ – బలమైన కుటుంబానికి పునాది లక్ష్యంతో శ్రీకారం చుట్టిన ‘స్వస్థ్ నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్’ కార్యక్రమాన్ని కాతేరు మల్లయ్యపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డా. ఈ.నాగదేవి, ఎంఎల్ హెచ్పి. ఎన్.సాహితి సింఫోనియా, ఏఎన్ఎం. ఎం. దేవి, స్టేట్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మద్దిపట్ల రజని, జిల్లా కార్యదర్శి స్వామి సూర్య కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి తండేల్ల సురేష్, మండల నాయకులు ఆకుల నర్సవేణి, ఎ. అరుణ, ధూళిపాళ పురుషోత్తమ శాస్త్రి. పిచ్చుక రాంబాబు. కోడూరి విభూషణరావు, కే రామారావు, పందిళ్ళ సురేష్, తదితరులు పాల్గొన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ పథకం తీసుకొచ్చారని, అక్టోబరు 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, మహిళలలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను, పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను అందించడం, రిఫరల్ సేవలు అందించడం చేస్తారని డా. ఈ.నాగదేవి వివరించారు. మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్స లు చేస్తారని, గర్భవతులను పరీక్షించి సరైన పోషక ఆహారం ఆవశ్యకత గురించి గర్భకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కౌన్సిలింగ్ నిర్వహించి, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, రక్తహీనత గల వారికి చికిత్సలు చేస్తారని, గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డ్స్ అందజేస్తారని వివరించారు. పిల్లల్లో సికిల్ సెల్ అని మియా గుర్తించి అవసరమైన వారికి చికిత్సలు అందించడం, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం, యుక్త వయసు బాలికలకు, మహిళలకు బహిష్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం చేయనున్నట్లు తెలిపారు.

## గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతి

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి శాఖ పకడ్బందీగా ఏర్పాట్లు – ఆర్డీవో రాణి సుస్మిత**




**విశ్వం వాయిస్ న్యూస్ – కొవ్వూరు** గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతిని వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ జెడ్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి శాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.

**భక్తుల సౌకర్యాలు –పకడ్బందీ ఏర్పాట్లు**

భక్తులకు త్రాగునీటి సదుపాయం, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనేందున ట్రాఫిక్ జామ్‌లు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రసాదాల పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, బార్కెటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ %ఁ% బి శాఖను ఆదేశించారు.

**ఆరోగ్యం, భద్రత – ప్రత్యేక శ్రద్ధ**

భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, మెడికల్ ఆఫీసర్‌ను నియమించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు సూచించారు. పంట్లులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ శాఖను ఆదేశించారు. గజేతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు అందుబాటులో ఉంచి, వారికి ప్రత్యేక టీషర్టు అందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

**తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యం**

ఈ సందర్భంగా పి.ఆర్. ఆనంద తీర్ధాచార్య మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం %-% దాస సాహిత్య ప్రాజెక్ట్ సౌజన్యంతో గోదావరి హారతి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానుండగా, విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ.వి. సుబ్బారావు, పురపాలక సంఘ మేనేజర్ ఎం.భరత్ బాబు, ఏడి మత్స్యశాఖ ఎస్.కె. దిల్షద్, దాస సాహిత్య ప్రాజెక్ట్ సిబ్బంది, పంపన త్రిమూర్తులు, కలగర శ్రీనివాసు, నిమ్మగడ్డ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## రాయవరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్** రాయవరం మండలంలోని చెల్లూరు, వెదురుపాక సావరం గ్రామాలకు సెప్టెంబర్ 20 శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు శుక్రవారం వారం ప్రకటన ద్వారా తెలిపారు. చెల్లూరు,వెదురుపాక 11 కెవి ఫీడర్ పరిధిలో లైన్ల మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, దీనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు

జిల్లా ఎస్ పి రాహుల్ మీనా




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలో గల పరిస్థితులు, బౌగోళికల ప్రదేశాల గురించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్ లు, వారు పనిచేయుచున్న కాలపరిమితి, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు, కేసులు ఎక్కువగా నమోదు అయ్యే ప్రాంతాల వివరాలు గురించి సంబంధించి అధికారులతో జిల్లా ఎస్పీ చర్చించారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి నిరంతరం అప్రమత్తంగా ఉండి, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తించాలన్నారు. మహిళలకు సంబంధించిన కేసులలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, శక్తి యాప్ వినియోగం, మాదక ద్రవ్యాలపై, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలిగేల అవేర్నెస్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, కోడిపందాలు వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటూ, ఎవరైనా వాటిని నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చెడు నడతగల వ్యక్తులపై నిఘా వుంచాలని వారి యొక్క కదలికలను, దైనందిన జీవన విధానాన్ని, వారు చేసే పనులను పరిశీలించి, ఏవైనా అనుమానిత చర్యలు ఉంటే వెంటనే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అందిపుచ్చుకో వాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడంతో పాటు, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించి, చట్టపరిధిలో వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. ఒకే సమస్య పునరావృతం కాకుండా చట్టపరిధిలో సరైన పరిష్కారాన్ని చూపించాలని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, అక్కడ వైరల్ అయ్యే సమాచారం నిజనిజాల ప్రకారమే ఉండేలా చూడాలని, అలాగే పోలీస్ అధికారులు విధులు నిర్వర్తించే తీరు ప్రజల్లో నమ్మకం కలిగించేలా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును సమీక్షించాలని, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. విధి నిర్వహణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి తగిన పరిష్కారాన్ని పొందాలన్నారు. రానున్న దసరా పండుగకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ , డిఎస్పిలు, సిఐలు పాల్గొన్నారు.

## 474 పొలిటికల్ పార్టీల గుర్తింపు రద్దు

ఢిల్లీ

దేశవ్యాప్తంగా 474 రిజిస్టర్ పొలిటికల్ పార్టీల గుర్తింపును కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. వరుసగా ఆరేళ్ల పాటు పోటీ చేయకపోవడంతో రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళనలో భాగంగా గుర్తింపులేని పార్టీలపై ఈసీఐ దృష్టి పెట్టింది. మొదటి విడతలో 334 రిజిస్టర్డ్ పార్టీలను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం.. తాజాగా 474 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. దీంతో ఇప్పటివరకు మొత్తం 808 రిజిస్టర్ పార్టీల గుర్తింపును ఈసీఐ రద్దు చేసింది. మరో 359 పార్టీల గుర్తింపు రద్దు చేసే ప్రక్రియలో ఈసీఐ ఉన్నట్లు సమాచారం. తాజాగా ఏపీలో 17, తెలంగాణలో 9 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు చేసింది. ఇప్పటివరకు 2520 గుర్తింపు లేని రిజిస్టర్ రాజకీయ పార్టీలు ఉండగా, తాజా తొలగింపుతో ఈ సంఖ్య 2046కు తగ్గిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని పేర్కొంది.

## లంబాడీల ఎస్టీ హోదాపై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ

బంజారా, లంబాడీ, సుగాలీ కులాలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. పిటిషనర్లు పోడియం బాలరాజు, మోడి యం శ్రీనివాసరావు సహా మరో ఇద్దరి తరఫున సీనియర్ న్యాయవాది పరమేశ్వరన్‌తో పాటు న్యాయవాదులు అల్లంకి రమేశ్, ఉండవల్లి అరుణ్ కుమార్, ఆర్.మమత వాదనలు వినిపించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 342కు పూర్తిగా విరుద్ధమని వారు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అసలైన ఆదివాసీ తెగలతో పోలిస్తే ఈ వర్గాలు ఇప్పటికే ఆర్థికంగా, సామాజికంగాఅభివృద్ధి చెందాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రధాన పిటిషన్లతో ఈ వ్యాజ్యాలను జత చేయా లని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరాన్ని మళ్లీ స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. బాగ్రాంలో అమెరికా మళ్లీ పాగా వేసే నిర్ణయాన్ని అఫ్గాన్ ప్రజలకు వదిలేయాలని అభిప్రాయపడింది. వారి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొంది. “అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది. అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు.

# దుర్గా మీనాక్షి ఆలయాన్ని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

వారసత్వ హక్కులు, కోర్టు తగాదాలకు చెల్లు చీటి

ఏక కుటుంబ ఏకఛత్రాధిపత్యానికి చెల్లుచీటీ

ఎట్టకేలకు విజయం సాధించిన గ్రామస్తులు


దేవాదాయ శాఖకు తొలి ఆదాయం రూ. 4,97,00

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేట పంచాయతీ పరిధిలోని శ్రీదుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయాన్ని దశాబ్దాల తరబడి భక్తి, ఆధ్యాత్మికత సేవల ముసుగులో దోచుకు తింటున్న ఏక కుటుంబ ఏకఛత్రాధిపత్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లుచీటి పలికింది. ఈ ఆలయాన్ని శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం భేషరతుగా స్వాధీనం చేసుకున్నది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించింది. దీంతో దశాబ్దాల తరబడి నకిలీ ధర్మకర్త, గ్రామస్తులకూ మధ్య న్యాయస్థానంలో నలుగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. నకిలీ ధర్మకర్తలు శాశ్వతంగా తోక ముడిచారు. 2011 జనాభా గణన ప్రకారం 329 ఇళ్ళు, 1170 మంది జనాభాతో ఉన్న ఈ గ్రామం 163 హెక్టార్లలో విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. 163 హెక్టార్లలో విస్తీర్ణంలో 11 హెక్టార్ల విస్తీర్ణం వ్యవసాయేతర వినియోగ భూమి ఉంది. ఈ 11 హెక్టార్ల విస్తీర్ణంలో 261 సర్వే నెంబర్లో 10.18 ఎకరాలు ప్రభుత్వ మెట్ట భూమి ఉంది. ఇదంతా రైతులు, గ్రామస్తుల ఆక్రమణలో ఉంది. 10.18 ఎకరాల్లోని సుమారు 1 ఎకరం భూమిలో కాకినాడకు చెందిన తులసి గుర్రప్ప 1983 లో శ్రీ దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయాన్ని, వంశ పారంపర్య ధర్మకర్తగా ఆయన కుటుంబానికి ఓ పెంకుటిల్లును, భక్తుల సౌకర్యార్థం ఒక షెడ్డును నిర్మించారు. గుర్రప్ప మరణం అనంతరం 2023 వరకూ ఆయన కుమారులు, కుటుంబీకుల ఏకఛత్రాధిపత్యంలోనే ఉంది. ఆలయం, ఉత్సవాలు నిర్వహణ, కానుకల ఆదాయం అంతా వారిదే. ఐతే వీరు స్థానికేతరులు కావడం, ప్రభుత్వ భూమిలోనే ఆలయాన్ని నిర్మించడం, ఆలయానికి గ్రామస్తులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయకుండా నియంత పాలన చేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు అంతా ఒక్కటి అయ్యారు. ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని గుర్రప్ప వారసులను కోరారు. ఐతే 10 మంది సభ్యులతో అందులో గుర్రప్ప కుటుంబీకుల నుంచి ఆరుగురు, గ్రామస్తుల నుంచి నలుగురు సభ్యులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేద్దామని గుర్రప్ప వారసులు మెలిక పెట్టారు. అత్యధిక సభ్యులు మీరు ఉండటం కాదు. మీ కుటుంబం నుంచి ఐదుగురు, అలాగే గ్రామస్తుల నుంచి మరో ఐదుగురితో ధర్మకర్తల మండలిని ఏర్పాటుకు గ్రామస్తులు ప్రతిపాదించారు. ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో తెగే వరకూ లాగారు. 2016 లో గ్రామస్తులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసి ప్రభుత్వంలో నమోదు చేయించారు. ఆలయానికి రోడ్డు విస్తరణలో కోల్పోయిన భూమికి బదులుగా సెంటు భూమిని కొని రిజిస్టర్డు ధర్మకర్తల మండలి అమ్మ వారి దేవాలయానికి దారాదత్తం చేసింది. దీంతో వాస్తవ ధర్మకర్త తులసి గుర్రప్పని, ఆయనే ఆలయాన్ని నిర్మించారని, ఆలయ వారసత్వ ధర్మకర్తలుగా మమ్మల్నే గుర్తించాలని గుర్రప్ప కుమారులు ఒకవైపు కోరుతూ ఉండగా ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఆపై రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో 2024 లో వ్యాజ్యాన్ని నమోదు చేసారు. ఈ వ్యాజ్యం కొనసాగుతుండగా ఈ ఏడాది దసరా ఉత్సవాలను రిజిస్టర్ ధర్మకర్తల మండలి ఘనంగా నిర్వహించింది. ఈ ఉత్సవాలకు డిజె. మైక్ సౌండ్ పరికరాలను ఉపయోగించి శబ్ద కాలుష్యానికి పాల్పడ్డమే కాకుండా హృద్రోగులను ఇబ్బంది పెట్టారంటూ గుర్రప్ప వారసులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరు వర్గాల పట్టుదలలూ తారా స్థాయికి చేరాయి. దీంతో ఉత్సవాల కానుకుల ధర్మ హుండీకి తాళాలను ఉమ్మడిగా బిడాయించారు. న్యాయస్థానం తీర్పు ఇంకా వెలువడలేదు. ఈ దేవాలయాన్ని రాష్ట్ర ధర్మాదాయ దేవాదాయ శాఖ పరిధిలోనికి విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్తర్వులను వెలువరించింది. ఈ మేరకు కలెక్టరు షన్ మోహన్ సగిలికి ఆదేశాలు జారీ చేసింది. ఆయన ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.నాగేశ్వర్రావు, తనిఖీ ఇన్స్పెక్టర్ వి.ఫణికుమార్, శంఖవరం మండలం తాహసిల్దారు అల్లాడి తాతారావు, కత్తిపూడి శ్రీ రాజా వత్సవాయ రాణి బుచ్చి సీతయ్యమ్మ బహదూర్ ధర్మసత్రం కార్యనిర్వహణ అధికారి యర్రా వేంకటేశ్వరరావు సీతయ్యమ్మపేట శ్రీదుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయాననికి సాయంత్రం చేరుకుని ఆలయాన్ని పూర్వపు ధర్మకర్తల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలోకి విలీనం ప్రక్రియను పూర్తి చేసి, ఈ ఆలయానికి కత్తిపూడి శ్రీ రాజా వత్సవాయ రాణి బుచ్చి సీతయ్యమ్మ బహదూర్ ధర్మసత్రం కార్యనిర్వహణ అధికారి యర్రా వేంకటేశ్వర రావును ఇంఛార్జి కార్యనిర్వహణ అధికారిగా నియమించి ఆలయం నిర్వహణ పూర్తి బాధ్యతలను అప్పగించారు. గత ఏడాది దసరా ఉత్సవాలకు ఉమ్మడిగా తాళాలు బిడాయించిన కానుకుల ధర్మ హుండీని తెరిచి లెక్కించారు. ఫలితంగా దేవాదాయ శాఖకు తొలి ఆదాయంగా రూ. 4,97,00 లు సమకూరింది. ఈ ఏటి దసరా ఉత్సవాలను జిల్లా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తజన రంజకంగా నిర్వహిస్తామని కొత్త ఇంఛార్జి కార్యనిర్వహణ అధికారి యర్రా వేంకటేశ్వరరావు ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఓట్ల చోరీని.. భారత జెన్ జీ అడ్డుకుంటుంది

న్యూఢిల్లీ

భారత్‌లోనూ జెన్–జీ ఓట్ల చోరీని అడ్డుకుంటుందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య రాజకీయ దుమారం రేపింది. ఓట్ల దొంగలను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రక్షిస్తున్నారని గురువారం ప్రత్యక్ష దాడికి దిగిన ఆయన.. ఓట్ల చోరీని అడ్డుకోవాలని 2000వ సంవత్సరం దరిదాపుల్లో జన్మించిన విద్యార్థులు, జెన్–జీకి శుక్రవారం ‘ఎక్స్’లో పిలుపిచ్చారు. ‘ఈ దేశ యువత, ఈ దేశ విద్యార్థులు.. ఈ దేశ జెన్–జీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటారు. ఓట్ల చోరీని అడ్డుకుంటారు. నేనెప్పుడూ వారికి అండగా నిలుస్తా’ అని తెలిపారు. నేపాల్లో జెన్–జీ చేపట్టిన ఉద్యమం హింసాత్మకం కావడం.. 50 మందికిపైగా విద్యార్థులు మరణించడం.. తదనంతర పరిణామాల్లో కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం కుప్పకూలడం తెలిసిందే. రాహుల్ జెన్–జీ ప్రస్తావన తేవడంపై బీజేపీ మండిపడింది. ఇది నేపాల్ తరహా సంక్షోభాన్ని రెచ్చగొట్టడమేనని బీజేపీ ?ఎంపీ నిశికాంత్ దూబే ‘ఎక్స్’లో విమర్శించారు. ‘భారత జెన్–జీ.. కుటుంబ రాజకీయాలకు, అవినీతికి, సైద్ధాంతిక అస్పష్టతకు వ్యతిరేకం. అనువంశిక రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీని చూసినవారు రాహుల్‌ను ఏ విధంగా భరిస్తారు? అవినీతికి వ్యతిరేకులైన యువత మిమ్మల్ని తరిమికొట్టకుండా ఉంటారా? జెన్–జీలో ఆగ్రహం పెల్లుబికితే ఈ దేశం వదిలి వెళ్లిపోవడానికి రాహుల్



సిద్ధంగా ఉండాలి. బంగ్లాదేశ్‌లో ఆందోళనకు దిగినవారు ఇస్లామిక్ రాజ్యం కోరుకుంటున్నారు. నేపాల్ యువత హిందూ రాజ్యం అడుగుతున్నారు. భారత్‌నూ వారు హిందూరాజ్యంగా మార్చవచ్చు. దేశం వీడిపోవడానికి రాహుల్ సన్నాహాలు చేసుకోవాలి’ అని స్పష్టంచేశారు. అంతర్యుద్ధం రావాలని ఆయన కోరుకుంటున్నారని.. దేశాన్ని చీల్చడానికి సొరొస్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నారని విమర్శించారు.

మహారాష్ట్ర సీఎం, బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ ఆయనపై మండిపడ్డారు. రాహుల్ ‘అర్బన్ నక్సల్’ అని.. దేశంలో అంతర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెసను ఎన్నుకోకపోతుండడంతో.. ప్రత్యామ్నాయ మార్గాల్లో అధికారంలోకి రావాలన్నది రాహుల్ ఆలోచనగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మండిపడ్డారు. ‘ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. రాహుల్‌ను ప్రజలెన్నుకోకపోవడం మా తప్పా? భారత్‌ను నేపాల్, బంగ్లాదేశ్‌లతో పోల్చుతూ చెత్త ప్రకటనలు చేస్తున్నారు. ఇలాంటి మనస్తత్వాలను భారతీయులు అంగీకరించరు. అరాచకం సృష్టించడానికి ఆయన ఇచ్చిన పిలుపును ప్రజలు ఆమోదించరు’ అని స్పష్టంచేశారు.

**ఈసీ.. చునావ్ కీ చౌకీదార్: రాహుల్**

ఈసీపై రాహుల్ మళ్లీ ఆరోపణలకు దిగారు. దానిని ‘చునావ్ కీ చౌకీదార్ (ఎలక్షన్ వాచ్‌మన్)’గా అభివర్ణించారు. ‘వేకువన 4 గంటలకు నిద్ర లేస్తారు.. 36 సెకన్లలో రెండు ఓట్లు తొలగిస్తారు.. తర్వాత మళ్లీ నిద్రపోతారు.. ఓట్ల చోరీ జరుగుతున్నది ఇలాగే. చునావ్ కీ చౌకీదార్ మెలకువగానే ఉంటారు. ఓట్ల దొంగతనాన్ని చూస్తూనే ఉంటారు.. మళ్లీ దొంగలనే కాపాడుతుంటారు’ అని శుక్రవారం ‘ఎక్స్’లో ధ్వజమెత్తారు. ఓట్ల దొంగతనం ఎలా జరుగుతోందో గురువారం తాను చెప్పిన 36 సెకన్ల వీడియోను ఈ సందర్భంగా ఆయన షేర్ చేశారు.

# నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

న్యూఢిల్లీ : సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం–అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ–ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీ–ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. ఈ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ముఖాముఖి సమావేశం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (జఔఉం) సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అయితే, మలేషియాలో ట్రంప్–మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఆయన పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శిస్తారని మలేషియా ప్రధానమంత్రి



దాతుక్ సెరి అన్వర్ ఇబ్రహీం ధృవీకరించారు. “అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శించి 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ఫోన్ చేశారు” అని అమ్ బ్యాంక్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకల్లో మలేషియా ప్రధాని అన్వర్ అన్నారు.ఈ శిఖరాగ్ర సమావేశానికి చైనా ప్రధాన మంత్రి లీ కెకియాంగ్ కూడా హాజరవుతారు. ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం (అక్టోబర్ 26–28) సందర్భంగా మోదీ, ట్రంప్ కలుసుకుంటే, నవంబర్‌లో భారతదేశంలో జరగనున్న క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశానికి సన్నద్ధం కావడంలో అది కీలకం కావచ్చు. క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ట్రంప్ భారతదేశాన్ని కూడా సందర్శించవచ్చని భావిస్తున్నారు. ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు? దీపావళి నాడు ఈ ఇద్దరు స్నేహితులు కలుస్తారా? అన్నదీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఇటీవల భారతదేశంలో నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్, అధ్యక్షుడు ట్రంప్ క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి, ముఖ్య నాయకుల సమావేశానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఆయన ఎటువంటి తేదీలను నిర్ధారించలేదు. గతంలో, జూన్ 17న జరిగిన ఫోన్ సంభాషణలో, ట్రంప్ భారతదేశాన్ని సందర్శించాలన్న ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. ప్రస్తుతం, ట్రంప్ ప్రయాణ ప్రణాళికలకు సంబంధించి భారతదేశానికి వాషింగ్టన్ నుండి ఎటువంటి అధికారిక సూచనలు అందలేదు. ఇప్పుడు అందరి దృష్టి మలేషియాలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై ఉంది. ఇక్కడ ట్రంప్–మోదీ మధ్య సమావేశం ప్రపంచ దౌత్యానికి ప్రధాన సంకేతంగా మారబోతుంది.

# బీజేపీపై ఈటల రాజేందర్ తీవ్ర అసంతృప్తి



**హైదరాబాద్ :** బీజేపీలో మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు ఊపిరి ఆడటం లేదని సన్నిహితులు చెబుతున్నారు. కమలం పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. అందుకే పదే పదే ఆత్మగౌరవం, ప్రజలు, పదవులు, గడడిపోచలు అనే కామెంట్స్ తరచూ వినిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా అధినాయకత్వంతో విభేదాలు వచ్చినట్టు ఇలాంటి కామెంట్స్ చేసిన విషయాన్ని ఆయన్ని దగ్గరగా గమనించిన వ్యక్తులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అలాంటి కామెంట్స్ ఈ మధ్య తరచూ చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి వచ్చిన ఉపఎన్నికల్లో విజయం సాధించిన ఈటల రాజేందర్ పరపతి బీజేపీలో బాగానే నడిచింది. మొన్నటి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నాయకుల పేర్లు పరిశీలించినప్పుడు కూడా ఆయన పేరు ప్రస్తావనకు వచ్చింది. ఒకానొక దశలో ఈటలే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కాబోతున్నారని ప్రచారం కూడా జరిగిపోయింది. ఆయన ప్రధానమంత్రితో భేటీ కావడంతో ఆ ప్రచారం నిజమని కూడా వార్తలు వచ్చాయి. సడెన్‌గా ఎవరూ ఊహించని రామచంద్రరావును బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌గా చేశారు. దీంతో ఒక్కసారిగా ఈటల శిబిరంలో నిరాశ అలుముకుంది. దీనికి తోడు ఆయన ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తున్నారనే ప్రచారం ఆయన వర్గంలో గట్టిగా వినిపిస్తోంది. దీనికి తోడు ఆయన కోవర్టుగా ముద్రించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే నియోజకవర్గం నుంచి దూరం చేసే పనులను ప్రత్యర్థులు చేస్తున్నారని సన్నిహితులు వాపోతున్నారు. కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత ఈటల పార్టీలో కష్టాలు మరింత ఎక్కువయ్యాయనే మాట పదే పదే వినిపిస్తోంది. క్రమంగా పార్టీకి దూరంగా జరుగుతున్నారనే వాదనకు బలం చేకూరే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. సెప్టెంబర్ 17న కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ఈటలకు అవమానం జరిగిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాజ్‌నాథ్‌ను కలిసేందుకు ఒక పాస్ అడిగనట్టు తెలుస్తోంది. ఇచ్చేందుకు పార్టీ ముఖ్యులు అంగీకరించలేదని బోగట్టా. ఆ పాస్ ఇవ్వకపోవడంతో అక్కడి నుంచి కోపంగా లేచి వెళ్లిపోయేందుకు సిద్ధమైనట్టు సన్నిహితులు చెబుతున్నారు. వెంటనే అక్కడే ఉన్న కొందరు ఆయన్ని శాంతిపజేసి పరిస్థితి చక్కదిద్దారని అంటున్నారు. ఈ మధ్య ఫామ్‌హౌస్‌తో తన నియోజకవర్గంలో కలిసిన కార్యకర్తలను ఉద్దేశించి చేసిన కామెంట్స్ మాదిరిగానే గురువారం కూడా ఆత్మగౌరం, పదవులకు రాజీనామాపై మాట్లాడారు. కోరిన పదవులు దక్కపోయినా బాధపడబోమని కానీ ఆత్మగౌరవం లేకపోతే కచ్చితంగా కొట్లాడాతామని హెచ్చరించారు. ఉద్యమ సమయంలో పదవులను గడ్డిపోచల్లాగా వదిలేశామని గుర్తు చేశారు. 20 ఏళ్లలో ఎవరైనా నాలుగుసార్లు ఎమ్మెల్యే అవుతారని కానీ తాను మాత్రం 7 సార్లు ఎమ్మెల్యే అయ్యానని రాజీనామాల విషయాన్ని ప్రస్తావించారు.అధ్యక్ష పదవి ఇవ్వకపోయినా కనీస గౌరవం దక్కడం లేదన్న అసంతృప్తితో ఈ కామెంట్స్ చేశారని అంటున్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూనే పార్టీలో తనను అవమానిస్తున్న వాళ్లకు, బీజేపీ అధినాయకత్వానికి సంకేతాలు ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే" మనం నిన్న(సెప్టెంబర్ 17) ఎగురవేసుకున్న జాతీయ జెండా తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తు చేసింది. దేశంతో పాటు మనకు స్వతంత్రం రాలేదని, దానికోసం మన పూర్వీకులు పడ్డ కష్టం భావితరాలకు అందించడమే నిన్న వేడుకల లక్ష్యం. అభివృద్ధి కావాలా ? ఆత్మగౌరవం కావాలా అంటే ముందు కోరుకొనేది ఆత్మగౌరవం, స్వయం పాలన.. కానీ ఆనాడు అది లేకుండే. ఆత్మగౌరవం కోల్పోయిన తరువాత వచ్చే ఏ పదవైనా గడ్డి పోచతో సమానం. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే పదవిని గడ్డి పోచలాగా విసిరి వేసినం. ఇరవై ఏళ్ళల్లో 4 సార్లు ఎమ్మెల్యే కావాల్సింది 7 సార్లు అయ్యాం. మాకు ఆత్మగౌరవం, స్వయంపాలన కావాలని కొట్లాడినం." అని అన్నారు.

# బెంగళూరు వద్దంటోంది...
# విశాఖ రమ్మంటోంది





**హైదరాబాద్ :** బెంగళూరులో భారీ వర్షాలు, ట్రాఫిక్ సమస్యలు, రహదారుల్లో గుంతలు ప్రతి వర్షాకాలంలో జాతీయ స్థాయిలో చర్చకు తెరతీస్తుంటాయి. ఇటీవల "బ్లాక్‌బక్" అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ చేసిన ఒక ట్వీట్ కర్ణాటక వ్యాప్తంగా దుమారం రేపింది. ఈ విషయం జాతీయ స్థాయిలో మరోసారి ప్రస్తావనకు వచ్చింది. బ్లాక్ బక్ కంపెనీ సీఈవో "రోడ్లు గుంతలతో నిండిపోయి, దుమ్ముతో ఉన్న రోడ్లతో విసిగిపోయాను. ఇది మాకు చాలా ఇబ్బంది కరంగా మారింది. గత ఐదేళ్లుగా ఈ పరిస్థితిలో ఎటువంటి మార్పు కూడా కనిపించడం లేదు. ఇక్కడి నుంచి వెళ్లిపోదాం అనుకుంటనున్నా" అని రాజేశ్ యాబాజీ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ కి కర్ణాటక ప్రభుత్వ నుంచి "బ్లాక్‌మెయిల్" అనే తరహాలో సమాధానం వచ్చింది.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బ్లాక్ బక్ కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీని విశాఖపట్నం రావాలని ఆహ్వానించారు. "హాయ్ రాజేశ్, మీ కంపెనీని విశాఖకి తరలించేందుకు నేను ఆసక్తిగా ఉన్నాను. భారతదేశంలోని టాప్ 5 పరిశుభ్రమైన నగరాల్లో విశాఖపట్నం ఒకటి కాబట్టి, ఇక్కడ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం. అదేవిధంగా, మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ గుర్తింపు పొందింది. ఈ విషయంలో ఏమైనా సాయం కావలంటే దయచేసి నన్ను నేరుగా సంప్రదించండి" అని ఎక్స్ వేదికగా నారా లోకేష్ పోస్ట్ చేశారుకర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ అన్న పదాలు ప్రభుత్వం పట్టించుకోదు అని వ్యాఖ్యానించారు. బెంగళూరు సిటీ ప్రపంచస్థాయి సంస్థలకు ఆకర్షణీయంగా ఉందని, రోడ్డు మరమ్మతుల కోసం రూ. 1,100 కోట్లను కేటాయించామని చెప్పారు. అలాగే, కాంట్రాక్టర్లకు నవంబర్ చివరి వరకు గడువు ఇచ్చామని, ఎవరి బ్లాక్ మెయిల్ కు మేం భయపడేది లేదన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. 'ఇతర రాష్ట్రాలకు, ప్రత్యేకంగా ఏపీకి ఉన్న తేడా ఇదే. మా ప్రజల ఫిర్యాదులను మేము పట్టించుకుంటాం. కానీ బ్లాక్‌మెయిల్ అని పదాలు వాడుతూ తోసిపుచ్చం. మేం వారి ఫిర్యాదులను, అభిప్రాయాలను మర్యాదపూర్వకంగా స్వీకరించి, పరిష్కారం కోసం ప్రయత్నిస్తాం" అని నారా లోకేష్ ఎక్స్ వేదికగా మరో పోస్ట్ చేశారు. 9 సంవత్సరాలుగా ఇాఖీఖీ (బెల్లందూర్) మా ఇల్లు, ఆఫీసుగా ఉంది. కానీ ఇప్పుడు ఇక్కడ కొనసాగడం చాలా కష్టంగా మారింది. మేం బయటకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. గత కొంతకాలం నుచి నా సహోద్యోగుల సగటు ప్రయాణ సమయం 1.5+ గంటలకు పెరిగింది (కేవలం ఒకవైపు ప్రయాణం). గుంతలు, దుమ్ముతో నిండిన రోడ్లు, వాటిని సరిదిద్దాలనే ఉద్దేశ్యం తక్కువగా ఉండటంతో ఇబ్బంది అవుతుంది. ఇక్కడ నాకు ఏ మార్పు కనిపించలేదు అని రాజేశ్ యాబాజీ తన పోస్టులో రాసుకొచ్చారు.

## హోం గార్డ్స్ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**హోం గార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ పంపిణీ**



**జగిత్యాల :** :జిల్లాలో పని చేస్తున్న హోం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ అండ్ రెయిన్ కోట్స్ ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ ఒ రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హోమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు,హోమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు

## నేటి బాలలే దేశ భవితవ్యానికి పునాది

**బాల్యం భవిష్యత్తుకు బాటలు వేద్దాం**

**సేవాభావం లయన్స్ క్లబ్ లక్ష్యం కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**



**కోరుట్ల :** నేటి బాలలే రేపటి భారత దేశ భవితవ్యానికి పునాది అని, బాల్యం భవిష్యత్తుకు బాటలు వేసేందుకు లయన్స్ క్లబ్ సేవా భావనీతో పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోరుట్ల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా ఏసుకొని గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువుల వితరణ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ సేవే లక్ష్యం గా పెట్టుకొని లయన్స్ క్లబ్ పని చేస్తుందని ఇందులో భాగంగా గడ్డమీది ఎల్లయ్య గౌడ్-పుష్ప స్మారకార్థం కుమారుడు,కోడలు సునీల్ కుమార్- లహరి సేవా దృక్పథంతో కోరుట్ల ఏసుకొని గుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు, అంగన్ వాడీ చిన్నారులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు,గ్లాసులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గంటుక సురేష్ బాబు, ఆడెపు మధు, అజయేందర్ రావు, ధనంజయ్, గాజంగి నాగభూషణం, కేజీ కృష్ణ, పుప్పాల ప్రభాకర్, భూనీరెడ్డి పడాల నారాయణ గౌడ్, గంగుల రాజ శేఖర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు అజయ్, టీచర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్ లో 16 నెలలుగా చెల్లించని మెస్ బిల్లులు.. మూసివేసి దశగా హాస్టళ్ళు

**28 నెలలుగా చెల్లించని హాస్టల్ అద్దె భవనాలు అద్దె**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ :** గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్ లో మెస్ బిల్లులు చెల్లించడం లేదని, అలాగే .. 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలు అద్దె చెల్లించడం లేదని,దీనితో హాస్టళ్ళు మూసివేసి దశ లో ఉన్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.16 నెలల నుంచి రాష్ట్రంలోనే ఎస్టీ హాస్టల్స్, మెస్ బిల్లులు కూరగాయల చిల్లులు నిత్యవసర వస్తువులు చిల్లులు డబ్బులు చెల్లించబడలేదు. దీని మూలంగా హాస్టల్లో నిర్వహింది లేక ఇబ్బంది గురియితునారు హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు ఇబ్బంది కలగకుండా అప్పులు తెచ్చి హాస్టల్లోనూ అతి కష్టంగా నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదు అప్పులకు వడ్డీలు కట్టలేక కూరగాయలు మాంసం గుడ్లు ఇతర నిత్యవసర వస్తువులు సప్లై చేసిన వారికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నరు..ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ అని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అద్దె భవనాలు యజమానులకు గత 28 నెలలుగా అద్దె బిల్లులు చెల్లించడం లేదు టోకెన్లు కూడా జారీ చేశారు కానీ బిల్లులు పాస్ చేయడం లేదు దీని మూలంగా ట్యాంకులో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంకు చేస్తులు కట్టకపోవడంతో బ్యాంకుల భవనాలు స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం అంటున్నారు.రాష్ట్రంలో ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సరిపోను లేక హాస్టల్ సీట్లు దొరకక చాలామంది గిరిజన బిడ్డలు చదువు కు దురమవుతున్నారన్నారు.50 నా కాలేజీ హాస్టల్స్, 100 ఃఅ కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.వవ సమావేశం లో గుజ్జ కృష్ణ,అనంతయ్య,నంగగోపాల్,శివకుమార్ యాదవ్,రవి యాదవ్,నరేష్ గౌడ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి భాధ్యత

**స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల :** ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటించడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛత హీసేవా కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చెత్త నిల్వ ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రంగా,పాఠశాలలు, ఏడబ్ల్యూసి, పీహెచ్సి, మార్కెట్, పబ్లిక్ ప్లేసేస్, దేవాలయాలు, శుభ్ర పరచడం, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పరిశుభ్రతా అవగాహన కార్యక్రమాలు, ఎం పి హెచ్ డబ్ల్యూ లకు హెల్త్ క్యాంపస్ లు నిర్వహించడం, సింగల్ యుజ్ ప్లాస్టిక్ నష్టాల గురించి వివరించారు.అక్టోబర్ 2 గాంధీ జయంతి ని ఉత్సవంలా జరపాలని తెలిపారు. సెప్టెంబర్ 25న ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమాన్ని అందరు కలిసి ఒక గంట శ్రమదానంతో గ్రామంలోని ప్రజా స్థలల్లో చెత్తను తోలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఆర్డీవో రఘువరన్, ఎస్బిఎం కన్సల్టెంట్ లు ఎం.హరిణి, జి. చిరంజీవి లు పాల్గొన్నారు .

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్ష సమావేశం**

**జగిత్యాల :** సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు.జిల్లాలో నమోదు ఆయన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత,బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయం తో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహా రెడ్డి,సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుండి దుర్గదేవి శరన్నవరాత్రోత్సవాలు

**పొలాస ఆలయంలో కరపత్రం ఆవిష్కరించిన నిర్వాహకులు**

**జగిత్యాల :** దసరా నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా ఈనెల 22 న దుర్గమాతాలను ప్రతిష్టించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.శుక్రవారం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడినుంచే కొనుగోలు చేస్తూన్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల కోసంబుగ్గారం మండలంలోనిచందయ్యాపల్లెలో యువకులు మొదటి సారి దుర్గమాతాను నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ, జయదుర్గ, వనదుర్గ, కనకదుర్గ, విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలిచి దసరా పండుగనాడు నిమజ్జనం చేస్తారు.అందులో భాగంగా బుగ్గారం, చిన్నాపూర్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, గొల్లపల్లి, పెగడపల్లి మండలం బతికేపల్లి, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దుర్గదేవిని ప్రతిష్టించనున్నారు.ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సందర్బంగా ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేస్తామన్నారు.22 న బాల త్రిపుర సుందరిగా, 23 న గాయత్రి దేవిగా, 24న మినాక్షి దేవిగా, 25 న అన్నపూర్ణ దేవిగా 26 న మహాలక్ష్మి దేవిగా, 27 న లలితా త్రిపుర సుందరిగా, 28 న మహచండి దేవిగా, 29 న సరస్వతీ దేవిగా, 30 న దుర్గదేవిగా, అక్టోబర్ 1 న కాళికాదేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా అమావారిని అలంకరణ చేయగా భక్తులకు దర్శనమిస్తారని స్వరూప తెలిపారు.ఆలయాకమిటి సభ్యులు, ట్రస్టి సభ్యులు ఉత్సవాళ్ళో పాలుపంచుంటారన్నారు.లలితసాహస్రణామ పారాయణం గావించిన సుహాసినిలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు

# సిగరేట్ మానేస్తే డయాబెటిస్ నయమవుతుందా?



డయాబెటిస్ ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది శరీరం గ్లూకోజ్‌ను జీవక్రియ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ వ్యాధి ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. ఇందులో టైప్ 2 డయాబెటిస్ అత్యంత సాధారణ రకం. ఇది ప్రపంచవ్యాప్తంగా 95% కంటే ఎక్కువ కేసులకు కారణమవుతుంది. ఇక టైప్ 1 డయాబెటిస్ వంశపారంపర్యంగా వస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్ జీవనశైలి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతుంది. ఆసియన్ హాస్పిటల్‌లోని సీనియర్ వైద్యుడు డాక్టర్ సందీప్ ఖర్బ్ దీని గురించి మాట్లాడుతూ.. ధూమపానం వల్ల డయాబెటిస్ ప్రమాదం ఎలా పెరుగుతుందో వివరించారు. ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం 30 నుంచి 40 శాతం ఎక్కువని ఆయన అన్నారు. సిగరెట్ రసాయనాలు కణాలను దెబ్బతీస్తాయని, వాపుకు కారణమవుతాయని, రక్తంలో చక్కెరను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తాయని ఆయన వివరించారు. ధూమపానం మధుమేహ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. మధుమేహం ఉన్నవారు ధూమపానం చేస్తే.. వారికి గుండె సమస్యలు, అధిక రక్తపోటు, మూత్రపిండాలు దెబ్బతినడం, అంధత్వం, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల అవయవాలు విచ్ఛేదనం అయ్యే అవకాశం ఉందని డాక్టర్ ఖార్బ్ హెచ్చరిస్తున్నారు. ధూమపానం మానేసిన 8 వారాలలోనే ఇన్సులిన్ మరింత సమర్థవంతంగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని పరిశోధనలో తేలింది. ధూమపానం మానేయడం వల్ల మధుమేహం నయం కాకపోయినా, శరీరాన్ని వ్యాధి నుంచి దూరంగా ఉంచడంలో, సంబంధిత ప్రాణాంతక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

# జామ క్యాన్సర్ బాధితులకు ఓ వరం..!



జామ పండు తినడానికి ఎంత రుచిగా ఉంటుందో.. ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుందని తరచూ మనం వింటూనే ఉంటాం..జామ పండు మాత్రమే కాదు, దాని ఆకులను తీసుకోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జామ పండులో చాలా సమస్యలను నయం చేసే శక్తి ఉంది. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. జామపండు నుండి తయారైన ఔషధం కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయడానికి కొత్త మార్గాన్ని అందించగలదని ఒక ముఖ్యమైన అధ్యయనం వెల్లడించింది. ఈ పరిశోధనను డెలావేర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు నిర్వహించారు. అన్నీ సరిగ్గా జరిగితే జామ చెట్ల నుండి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయగల ఔషధాన్ని త్వరలో అభివృద్ధి చేయవచ్చు అంటున్నారు పరిశోధకులు. అవును.. అమెరికాలోని డెలావేర్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో విప్లవాత్మక ఫలితాలను సాధించారు. ఈ పరిశోధన లక్షలాది మంది కాలేయ క్యాన్సర్ రోగులకు కొత్త ఆశను అందించింది. జామ మొక్కల నుండి పొందిన అణువులను ఉపయోగించి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయడానికి డెలావేర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఈ పరిశోధనకు కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ విలియం చెన్ నాయకత్వం వహించారు. అతని బృందం సహజ ఉత్పత్తి మొత్తం సంశ్లేషణ అనే ప్రక్రియను అభివృద్ధి చేసింది. ఈ ప్రక్రియ జామపండు అణువులను తక్కువ ఖర్చుతో, పెద్ద ఎత్తున ప్రయోగశాలలో పునఃసృష్టించడానికి వీలుకల్పిస్తుంది. ఈ పద్ధతి కాలేయ క్యాన్సర్ చికిత్సను చౌకగా, మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రస్తుతం, ఈ చికిత్స చాలా ఖరీదైనది. తక్కువ మనుగడ రేటును కలిగి ఉంది. ప్రకృతి నుండి తీసుకోబడిన మందులు చాలా కాలంగా ఆధునిక వైద్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఇందులో భాగంగానే సులభంగా అందుబాటులో ఉన్న రసాయనాలను ఉపయోగించి జామ అణువులను పునఃసృష్టించే సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది పరిశోధకులు ప్రయోగశాలలో తగినంత పరిమాణంలో ఈ అణువులను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. దీని వలన వైద్యపరంగా చికిత్సను సులభంగా తీసకోవచ్చు అంటున్నారు.. జామ మొక్క నుండి తక్కువ మొత్తంలో అణువులను తీసుకోవడం ద్వారా, దీనిని సంశ్లేషణ చేసి పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చు. అనేక చెట్లను నరికివేయవలసిన అవసరం కూడా ఉండదని చెబుతున్నారు. జామకాయ నుండి తీసుకోబడిన అణువులను ఉపయోగించి కాలేయం, పిత్త వాహిక క్యాన్సర్‌లకు చికిత్స చేసే సామర్థ్యాన్ని డాక్టర్ చెన్ బృందం కనుగొంది.

# రోజుకు 2.5 లీటర్ల నీరు తాగితే..



హైడ్రేటెడ్‌గా ఉండటానికి, మనం రోజూ 2 నుండి 3 లీటర్ల నీరు త్రాగాలి అని ఎప్పుడూ చెబుతుంటారు. ఇది మన మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరం. కొంతమంది డీటాక్స్ వాటర్ కూడా తాగుతారు. మనిషికి నీరు ఎంతో అవసరం. నీరు లేకపోతే మనం ఉండలేం. వైద్యులు కూడా పుష్కలంగా నీరు తాగాలని చెబుతారు. రోజుకు 2 నుంచి 3 లీటర్ల వరకు నీరు తాగాలని చెబుతారు. అయితే ఈ మొత్తం అందరికీ సరిపోతుందా..? లేదా అంతకంటే ఎక్కువ అవసరమా? అనే సందేహాలు చాలామందిలో ఉన్నాయి. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లోని ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రోహిత్ శర్మ ప్రకారం.. రోజుకు 2.5 లీటర్ల నీరు తాగడం సాధారణంగా సరిపోతుంది. అయితే ఇది వ్యక్తి శరీర బరువు, వయస్సు, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులు, వారి దైనందిన కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఉదాహరణకు.. ఎండాకాలంలో ఎక్కువ నీరు తాగడం అవసరం. అలాగే వ్యాయామం చేసేవారు లేదా శారీరకంగా ఎక్కువగా శ్రమించే వారికి కూడా ఎక్కువ నీరు అవసరం. నీటితో పాటు, పండ్లు, కూరగాయలు వంటి నీరు అధికంగా ఉండే ఆహారాలు కూడా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. మన శరీరం సహజంగానే విషపదార్థాలను బయటకు పంపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రక్రియను ముఖ్యంగా కాలేయం, జీర్ణ వ్యవస్థ నిర్వహిస్తాయి. కాబట్టి డీటాక్స్ పానీయాలు తప్పనిసరి కాదని వారు అంటున్నారు. ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం, సరైన మోతాదులో నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. డీటాక్స్ పానీయాల వల్ల బరువు తగ్గడం, ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, శాస్త్రీయంగా అవి ఇంకా పూర్తిగా నిరూపించబడలేదు. ఏదైనా డీటాక్స్ పానీయం తీసుకోవాలంటే ముందుగా నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది. రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు తాగడం ఒక సాధారణ వ్యక్తికి అనువైనది. కానీ చాలా తక్కువ నీరు తాగితే అలసట, తలనొప్పి, పొడి చర్మం వంటి సమస్యలు వస్తాయి. అదేవిధంగా శరీర అవసరాలకు మించి ఎక్కువ నీరు తాగడం కూడా ప్రమాదకరం. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను దెబ్బతీసి, వాంతులు, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, దాహం వేసినప్పుడు మాత్రమే కాకుండా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. అంతేకాకుండా మీకు మూత్రపిండాల సమస్యలు వంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, ఎంత నీరు తాగాలి అనే విషయంపై వైద్యుడిని సంప్రదించాలి.

# అరటి, ఆపిల్.. బరువు తగ్గేందుకు ఏది మంచిది!



ఈ మధ్య చాలా మంది బరువు తగ్గాలని, స్లిమ్‌గా కనిపించాలని అనుకుంటున్నారు. ఇందుకోసం జిమ్ వెళ్లి వర్కౌట్స్ చేయడం, డైట్స్ ఫాలో అవడం చేస్తుంటారు. ఈ క్రమంలో బరువు తగ్గేందుకు కొన్ని రకాల పండ్లను కూడా ఎంపిక చేసుకుంటారు. వాటిలో అరటి, ఆపిల్ పండ్లు కూడా ఉన్నాయి. బరువు తగ్గాలనుకునే వారు తినే పండ్లలో అరటి, ఆపిల్ అనేవి అగ్రస్థానంలో ఉంటాయి. వేయిట్ లాస్ అవ్వాలనుకున్న చాలా మంది వ్యాయామం తర్వాత లేదా ముందు ఈ పండ్లను తీసుకుంటారు. కానీ బరువు తగ్గడానికి ఏది బాగా సరిపోతుంది? ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల నుండి కేలరీలు, చక్కెర వరకు, వాటిలోని పోషకాలను పోల్చి చూశాం. అధిక పోటాషియం: అరటి పండులో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ శరీరానికి సూపర్ హీరో లాంటివి, వాటిలో అధిక పొటాషియం కంటెంట్ ఉండటం వల్ల ద్రవ సమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది, అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పరిశోధన ప్రకారం పొటాషియం స్ట్రోక్, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చూపిస్తుంది. అధిక ఫైబర్: అలాగే అరటిపండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి మిమ్మల్ని క్రమం తప్పకుండా, సంతృప్తికరంగా ఉంచుతాయి. కరిగే, కరగని ఫైబర్ రెండింటితో, అవి ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతాయి. ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలలో ఆ ఇబ్బందికరమైన స్పైక్‌లను నివారిస్తుంది.అరటిపండ్లు ప్రయాణంలో తినడానికి ఉత్తమమైన చిరుతిండి, ఇవి త్వరగా శక్తిని పెంచుకోవడానికి లేదా వ్యాయామం తర్వాత తినడానికి సరైనవి. అంతేకాకుండా, అవి చాలా తక్కువ ధరకే లభిస్తాయి. అలానే ప్రతిచోటా అందుబాటులో ఉంటాయి. అధిక ఫైబర్: ఆపిల్స్ ఫైబర్ కి పవర్ హౌస్, వీటిని తిన్నప్పుడు ఇవి మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## వీటిని వాడడం స్టార్ట్ చేస్తే.. ఇక టూత్‌బ్రష్‌లకు గుడ్‌బై చెప్పాల్సిందే..




దంతాల ఆరోగ్యానికి టూత్‌పేస్ట్‌లు, బ్రెష్ వాడడం కంటే ప్రకృతిలో సహజంగా లభించే మూలికలు, వేప, వంటి చెట్ల కొమ్మలను ఉపయోగించడం ఉత్తమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని ఉపయోగించడం వలన ఆరోగ్యంతో పాటు తెల్లటి దంతాలు కూడా సొంత చేసుకోంచ్చుంటున్నారు. దంతాల ఆరోగ్యం కోసం మనం ఇప్పుడు ఎక్కువగా టూత్‌పేస్ట్‌లు బ్రెష్‌లు వాడుతున్నాం. కానీ దంతాలు పసుపు రంగులోకి మారడానికి, చిగుళ్ళు బలహీనపడటానికి ఇదే కారణమని చాలా మందికి తెలియదు. ఇవేవీ అందుబాటులో లేనప్పుడే మన పెద్దవాళ్లు ప్రకృతిలో సహజంగా దొరికే మూలకాలు, చెట్ల కొమ్మలతో పళ్లు శుభ్రం చేసుకునేవారు. కొన్ని గ్రామాల్లో, ఈ వేప, అకాసియా కర్రలను ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. కాబట్టి మనం కూడా మన పెద్దలు ఉపయోగించిన ఈ పద్ధతిని పాటిస్తే, మన దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.మనకు ప్రకృతిలో దొరికే మూలికల కర్రలతో దంతాలను శుభ్రంచేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నారు. వేప, అకాసియా లేదా కరంజా వంటి చెట్ల కర్రలతో తయారు చేయబడిన సహజ టూత్ బ్రష్‌లతో పళ్లు తోముకోవడం ద్వారా దంతాలు ప్రకాశవంతగా మెరవడంతోపలు దృడంగా మారుతాయి. అలాగే చిగుళ్ళకు మంచి మసాజ్ లభిస్తుంది. అంతేకాకుండా నోటిలో ఉన్న బ్యాక్టీరియా కూడా తొలగిపోతుంది.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## బిజినెస్ వాయిస్

### అమెరికాతో టారిఫ్ సమస్యలకు 8-10 వారాల్లో పరిష్కారం



అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాలు మరో రెండు నెలల్లో పరిష్కారమవుతాయని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పందం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవడమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రాబోయే 8-10 వారాల్లోగా భారతీయ వస్తువులపై అమెరికా విధించిన టారిఫ్‌కు పరిష్కారం లభిస్తుందని అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది ఆగష్టులో అమెరికా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీంతో మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరుకుంది. అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భారత్ రష్యా చమురు కొనుగోలును కొనసాగిస్తోంది. అమెరికా నిర్ణయం వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. ఫలితంగా జూలైలో 8.01 బిలియన్ డాలర్లు(రూ. 70 వేల కోట్ల) నుంచి ఆగష్టులో 6.86 బిలియన్ డాలర్ల(రూ. 60 వేల కోట్ల)కు చేరాయి.

### క్రెడిట్ కార్డు యూజర్లకు బ్యాడ్ న్యూస్.. రెంట్ పేమెంట్స్ ఆపేసిన ఫిన్‌టెక్



క్రెడిట్ కార్డ్.. ఈ రోజుల్లో ఇది చాలా కామన్ గా దాదాపు ఉద్యోగులందరి వద్ద ఉంటోంది. వచ్చే జీతం సరిపోక.. ఇతర అవసరాల కోసం క్రెడిట్ కార్డు నుంచి డబ్బు తీసుకుని వాడుకునే వారెందరో ఉన్నారు. అయితే ఇందులో ఉండే రెంట్ పేమెంట్ ఆప్షన్ ను భారీస్థాయిలో వినియోగిస్తూ.. నగదు కొరత అవసరాలను తీర్చుకుంటున్నారు. క్రెడిట్ కార్డు ద్వారా మరో అకౌంట్ కు అమౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి.. తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. దీనిపై ఆర్బీఐ తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ తో ఆ సేవలకు బ్రేక్ పడినట్లయింది. ప్రముఖ ఫిన్ టెక్ సంస్థలైన ఫోన్ పే, పేటీఎం, క్రెడ్.. రెంట్ పేమెంట్ సేవల్ని ఆపివేశాయి. దీంతో క్రెడిట్ కార్డు దారులు ఆల్టర్నేటివ్ ఆప్షన్స్ ను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. క్రెడిట్ కార్డు దారులు రెంట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా తమ నగదు అవసరాలను తీర్చుకుంటున్నారన్న విషయాన్ని కొన్నిబ్యాంకులు ముందుగానే గుర్తించాయి. ఎణఖీజ, ×జ×జ× వంటి సంస్థలు ఈ తరహా చెల్లింపులకు 1 శాతం ఫీజును వసూలు చేస్తున్నాయి. పైగా రివార్డు పాయింట్లను కూడా ఆపేశాయి. కొన్ని ఫిన్ టెక్ సంస్థలు సైతం కొన్నాళ్లు ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రెంట్ పేమెంట్ ఆప్షన్ ను ఆపి.. స్ట్రిక్ట్ కేవైసీ రూల్స్ తో తిరిగి ప్రారంభించాయి.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై అదానీ గ్రూప్‌కు సెబీ క్లీన్ చిట్



అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన గ్రూప్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ గ్రూప్ దాని లిస్టెడ్ కంపెనీలలోకి నిధులను మళ్లించినట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది. చేసిన ఆరోపణలను హిండెన్‌బర్గ్ రుజువు చేయలేకపోయిందని స్పష్టం చేసింది. రెండు వేర్వేరు ఆర్డర్లలో.. ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మానిప్యులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిగిందని, అవన్నీ నిరాధారమైనవని తేలాయని సెబీ వెల్లడించింది. 2023, జనవరిలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను మేనిప్యులేట్ చేస్తోందని, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌లోని వివిధ కంపెనీల నుంచి నిధులను స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసిన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు నిధులు సమకూర్చడానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను ఒక మార్గంగా ఉపయోగించారని ఆరోపించింది. అదానీ గ్రూప్ కంపెనీలతో జరిగిన లావాదేవీలలో ఎటువంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ బోర్డు సభ్యుడు కమలేష్ సి వర్ష్ణే అన్నారు. పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించే సెక్యూరిటీలు లేదా నియంత్రణను స్వాధీనం చేసుకోవడంలో ఎటువంటి ఉల్లంఘనలు లేవని కూడా సెబీ గుర్తించింది. కాబట్టి అదానీ సంస్థలు లేదా నిర్వాహకులపై బాధ్యులను చేయడానికి లేదా జరిమానాలు విధించడానికి ఎటువంటి ఆధారాలు లేవని సెబీ నిర్ధారించింది. అదానీ గ్రూప్ రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించిందని, ఎక్కడా కూడా నిధులను పక్కదారి పట్టించిన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అప్పట్లో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల కారణంగా అదానీ గ్రూప్ భారీగా సంపదను కోల్పోయింది. ఆ సమయానికి ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగానూ ఎదుగుతున్న గౌతమ్ అదానీ ఒక్కసారిగా టాప్-10 దిగువకు పడిపోయారు. అదానీ గ్రూప్ సంపద 150 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగానే క్షీణించింది. ఆ తర్వాత అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్టు ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదికను ఇచ్చింది. ఆ తర్వాత నుంచే కుప్పకూలిన అదానీ గ్రూప్ షేర్లు క్రమంగా నిలదొక్కుకున్నాయి. ఇప్పుడు సెబీ ఇచ్చిన క్లీన్ చిట్‌తో కంపెనీ షేర్లు మళ్లీ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి.

## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త చెప్పిన కేంద్రం




దేశంలోని కోట్లాది పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులు తమ పాస్‌బుక్ వివరాలను మరింత సులభంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాస్‌బుక్ లైట్ అనే పేరుతో ఈపీఎఫ్ ఒక కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ కొత్త విధానాన్ని కేంద్ర కార్మిక శాఖామంత్రి మాన్సుక్ మాండవీయ ప్రకటించారు. ఇంతకాలం పీఎఫ్ సభ్యులు తమ పాస్‌బుక్ వివరాలను తెలుసుకోవాలంటే మెంబర్ పోర్టల్లో లాగిన్ అయి, అక్కడి నుంచి ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేస్తూ, ఇప్పుడు మెంబర్ పోర్టల్లోనే నేరుగా పాస్‌బుక్ లైట్ ద్వారా తమ కంట్రిబ్యూషన్లు, విత్ డ్రాయల్స్, బ్యాలెన్స్ వంటి ముఖ్యమైన వివరాలను తెలుసుకోవచ్చు. అయితే, గ్రాఫికల్ డిస్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి పాస్‌బుక్ కోసం పాత పోర్టల్ కూడా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నూతన విధానంతో పీఎఫ్ బదిలీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత వస్తుందని, తమ బ్యాలెన్స్, సర్వీస్ కాలాన్ని సరిగ్గా బదిలీ చేశారో లేదో సభ్యులు సులభంగా నిర్ధారించుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. మరో ముఖ్యమైన సంస్కరణలో భాగంగా, పీఎఫ్ క్లెయిమ్ ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. గతంలో పీఎఫ్ బదిలీలు, సెటిల్మెంట్లు, అడ్వాన్సుల వంటివాటికి ఉన్నతాధికారుల నుంచి పలు దశల్లో ఆమోదం అవసరం కావడంతో జాప్యం జరిగేది. ఇప్పుడు ఈ ఆమోద ప్రక్రియను సరళీకృతం చేసి, క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు వీలు కల్పించారు. దీనివల్ల సభ్యులకు సేవలు త్వరగా అందడంతో పాటు, క్షేత్రస్థాయి కార్యాలయాల్లో జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ నూతన సంస్కరణలన్నీ సభ్యుల సౌలభ్యం, పారదర్శకత, సంతృప్తిని పెంచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టినట్లు ఈపీఎఫ్ఎ వెల్లడించింది.

# ఫైనల్‌లో తడబడ్డ నీరజ్ చోప్రా



ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత జావెలిన్ అభిమానులకు ఈసారి నిరాశ మాత్రమే మిగిలింది. దేశం ఆశలు పెట్టుకున్న స్టార్ అథ్లెట్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా ఈ టోర్నీలో తన సామర్థ్యానికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మరోవైపు, జావెలిన్ విభాగంలో బరిలోకి దిగిన మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ కూడా తృటిలో పతకాన్ని కోల్పోయాడు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో జావెలిన్ విభాగంలో భారత్‌కు ఒక్క పతకం కూడా దక్కలేదు. గురువారం టోక్యో వేదికగా జరిగిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో మొత్తం 12 మంది అథ్లెట్లు పోటీపడ్డారు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. తన ఆరు ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా 85 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. రెండో ప్రయత్నంలో విసిరిన 84.03 మీటర్లే అతని అత్యుత్తమ త్రోగా నిలిచింది. మూడో, ఐదో ప్రయత్నాల్లో ఫౌల్స్ చేయడంతో ఒత్తిడికి గురైన నీరజ్, చివరికి ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంలో ఒలింపిక్స్‌తో పాటు పలు అంతర్జాతీయ వేదికలపై అద్భుతాలు చేసిన నీరజ్, ఈసారి విఫలమవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే, ఇదే ఈవెంట్‌లో మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అంచనాలకు మించి రాణించిన సచిన్, తన అత్యుత్తమ ప్రయత్నంలో 86.27 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన థాంప్సన్ 86.67 మీటర్లతో కాంస్య పతకాన్ని గెలుచుకోగా, సచిన్ కేవలం 40 సెంటీమీటర్ల స్వల్ప తేడాతో పతకాన్ని కోల్పోయారు. పతకం చేజారినప్పటికీ, అతని పోరాటపటిమపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సచిన్ ప్రదర్శన భారత అథ్లెటిక్స్ భవిష్యత్తుపై కొత్త ఆశలు రేకెత్తించింది.

## ఐపీఎల్ జట్లు కూడా పాక్‌ను ఓడించగలవు



ఆసియా కప్ 2025 లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్ ఎప్పటిలాగే అభిమానుల్లో విశేష ఆసక్తిని రేపింది. రెండు జట్ల మధ్య జరిగే ప్రతి పోటీ క్రికెట్ మాత్రమే కాకుండా భావోద్వేగాలకు, గర్వానికి ప్రతీకగా మారిపోతుంది. ఈసారి కూడా అదే స్థాయి హైప్ ఉండగా, చివరికి టీమిండియా అద్భుత ప్రదర్శనతో ఘనవిజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో సమష్టిగా రాణించిన భారత ఆటగాళ్లు, పాక్ జట్టును చిత్తు చేశారు. ఈ విజయం తర్వాత భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా పాక్ జట్టు ప్రదర్శనపై అభిమానులు, విశ్లేషకులు సోషల్ మీడియాలో విమర్శలు కురిపిస్తున్నారు. అంచనాలకు తగ్గట్టుగా ఆడలేకపోవడమే కాకుండా, ముఖ్యమైన సమయం లో తడబడటం పాక్ జట్టు వైఫల్యానికి కారణమని అనేక మంది అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.


## క్రీడా వాయిస్

### ఆఫ్ఘనిస్తాన్‌పై శ్రీలంక ఘన విజయం



అబుదాబి వేదికగా జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో శుక్రవారం ఆసక్తికరమైన మ్యాచ్ జరిగింది. అబుదాబిలోని ప్రసిద్ధ షేక్ జాయెద్ స్టేడియంలో శ్రీలంక-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరిగిన ఈ పోరు క్రికెట్ అభిమానులను ఉత్కంఠకు గురి చేసింది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభంలోనే శ్రీలంక బౌలర్లకు బలమైన ప్రతిఘటన ఇవ్వాలని ఆఫ్ఘన్ బ్యాట్స్‌మన్‌లు ప్రయత్నించినప్పటికీ, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోవడంతో జట్టు పీడనానికి లోనైంది. శ్రీలంకకు విజయం అందించిన ప్రధాన ఆయుధంగా నువాన్ తుషారా నిలిచాడు. తన వేగం, లైన్-లెంగ్త్, అద్భుతమైన వేరియేషన్లతో ఆఫ్ఘన్ బ్యాటింగ్‌ను చిత్తుచేసి, కీలక వికెట్లు పడగొట్టాడు. పవర్ ప్లే ముగిసేలోపు రెండు టాప్ ఆర్డర్ వికెట్లు కూల్చిన తుషారా, మధ్య ఓవర్లలో కూడా అదే రీతిలో దాడి కొనసాగించాడు. అతని స్పెల్ వల్ల ఆఫ్ఘనిస్తాన్ పెద్ద స్కోరు వైపు సాగడంలో విఫలమైంది. బంగ్లాదేశ్ కూడా ఇప్పుడు సూపర్-4కు అర్హత సాధించింది. అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. అఫ్గానిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ నబీ ఆఖరి ఓవర్‌లో వీరవిహారం చేశాడు. తన అనుభవాన్ని రంగరించి, వరుస సిక్సర్లతో జట్టు స్కోరును అమాంతం పెంచాడు. అయితే, ఆఫ్ఘన్ బౌలర్లు ఈ స్కోరును కాపాడుకోలేకపోయారు. శ్రీలంక 18.4 ఓవర్లలో 171 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. శ్రీలంక విజయానికి కుశాల్ మెండిస్ హీరోగా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కుశాల్ మెండిస్ హీరో. మెండిస్ 52 బంతుల్లో 74 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు కూడా బాదాడు. మెండిస్‌తో పాటు శ్రీలంక తరపున కుశాల్ పెరీరా కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. పెరీరా 20 బంతుల్లో 28 పరుగులు చేయగా, చరిత్ అసలంక 12 బంతుల్లో 17 పరుగులతో ఆఫ్ఘనిస్తాన్ ఆశలను దెబ్బతీశాడు. చివరికి, కమిందు మెండిస్ కూడా 13 బంతుల్లో 26 పరుగులు చేశాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు స్పిన్ బౌలింగ్‌కు ప్రసిద్ధి చెందింది. కానీ ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ బౌలింగ్ తేలిపోయింది.

# ఓజీ ప్లానింగ్ అదరహో..




ఈ మధ్య పెద్ద సినిమాల రిలీజ్ ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్ల వాటి ఓపెనింగ్స్ విషయంలో కొంత ఇబ్బంది తప్పడం లేదు. సెన్సార్ చేయించడంలో ఆలస్యం చేస్తున్నారు. అలాగే అదనపు రేట్లు, షోల కోసం ప్రభుత్వాల నుంచి జీవోలు తెప్పించుకోవడంలోనూ ఆలస్యం అవుతోంది. దరఖాస్తు ఆలస్యంగా చేస్తున్నారా.. అక్కడ ప్రభుత్వాల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందా తెలియడం లేదు కానీ.. చాలా సినిమాలకు రిలీజ్‌కు రెండు మూడు రోజుల ముందు వరకు క్లియరెన్స్ రావట్లేదు. దీంతో బుకింగ్స్ బాగా లేటుగా మొదలు పెడుతున్నారు. దీని వల్ల జనాల సమయం వృథా అవుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా కోత పడుతోంది. అదనపు రేట్లు, షోల వల్ల వచ్చే ప్రయోజనం కూడా దెబ్బ తింటోంది. హరిహర వీరమల్లు, వార్–2, కూలీ.. లాంటి క్రేజీ సినిమాల విషయంలో వాటి మేకర్స్ ఇలాగే ఇబ్బంది పడ్డారు. ఐతే టాలీవుడ్ నెక్ట్స్ బిగ్ రిలీజ్ 'ఓజీ' మేకర్స్ మాత్రం ఆ తప్పు చేయలేదు. ఈ సినిమాకు ఏపీలో వారం ముందే రేట్లు, షోలకు సంబంధించిన జీవో వచ్చేసింది. డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే ప్రిమియర్స్‌కు సన్నాహాలు చేసుకుంటున్నారు. మిగతా షోలకు కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ జరుగుతోంది. తెలంగాణలో అదనపు రేట్లు, షోలకు అనుమతులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా అనే కారణంతో 'వీరమల్లు'కు ఛాన్స్ ఇచ్చారే తప్ప.. 'ఓజీ'కి ఆ అవకాశం ఉండకపోవచ్చు.






# లెజెండరీ స్టార్లను ఇలా గుర్తు చేసుకోవాలి




ఇప్పటి ట్రెండ్ ఎలా ఉందంటే రీ రిలీజులకు సైతం రెగ్యులర్ టికెట్ రేట్లు పెట్టి దోచేసుకుంటున్నారు. కొందరైతే ఇంకో మెట్టు పైకెక్కి నూటా యాభై రూపాయలు ఉన్న చోట ప్రభుత్వ గరిష్ట పరిమితి ఉంది కదాని రెండు వందల దాకా పెట్టేసి అభిమానుల ఎమోషన్లను క్యాష్ చేసుకుంటున్నారు. ఈ మధ్య ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో ఇదో నిత్య కృత్యంగా మారిపోయింది. అందుకే సామాన్య ప్రేక్షకులు మాకొద్దు ఈ పాత సినిమాలంటూ యూట్యూబ్, ఓటిటిలో చూసుకుంటున్నారు. ఇది గుర్తించారు కాబోలు అక్కినేని ఫ్యాన్స్ ఒక మంచి ఆలోచన చేశారు. అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సెప్టెంబర్ 20 అంటే శనివారం వస్తోంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ ని ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఉచితంగా ప్రదర్శించబోతున్నారు. వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పైసా ఖర్చు లేకుండా ప్రేమాభిషేకం, డాక్టర్ చక్రవర్తి లాంటి క్లాసిక్స్ ని చూసేయవచ్చు. బుక్ మై షోలో చేసుకున్నా ఎలాంటి రుసుము ఉండదు. లేదా నేరుగా థియేటర్ కు వెళ్లినా ఫ్రీగా కుర్చీలో కూచుని చూసేయడమే. అక్కినేని ఫ్యాన్స్ ఎప్పటికీ మర్చిపోలేని ఆణిముత్యాల్లాంటి సినిమాలవి. ముఖ్యంగా ప్రేమాభిషేకంకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. నలభై సంవత్సరాల పాత సినిమా అయినా సరే పాటలు ఇప్పటికీ వినగానే ఊపేస్తాయి. ఇలాంటి ప్రదర్శనలు మొదటిసారి కాదు. గతంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన నటించిన మూడు వందల పైచిలుకు సినిమాలను రోజుకు ఒకటి చొప్పున గుంటూరు పెమ్మసాని థియేటర్ లో ఏడాది పాటు వేశారు.




# కేరళలో తీసిన తెలుగు మూవీ.. టీజర్ రిలీజ్

గతేడాది రిలీజైన 'క' సినిమాతో కిరణ్ అ?బ్బవరం.. చాన్నాళ్ల తర్వాత ఓ హిట్ అందుకున్నాడు. కానీ ఈ ఏడాది 'దిల్ రుబా'తో ఫ్లాప్ చవిచూశాడు. ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఒకటి 'కె ర్యాంప్'. జైన్స్ నాని అనే దర్శకుడు ఈ మూవీ తీస్తున్నాడు. దీపావళికి సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఒకటి రెండు బూతులు, లిప్ కిస్‌లతో యూత్‌ని ఆకట్టుకునేలానే ఉంది. ఈ సినిమా షూటింగ్ అంతా కేరళలోనే తీసినట్లు టీజర్ బట్టి అర్థమైంది. టీజర్ బట్టి చూస్తే రొటీన్ స్టోరీలానే అనిపిస్తుంది కానీ కామెడీ కాస్త ఎక్కువగానే ఉండనుందని అనిపిస్తుంది. ఇందులో కిరణ్ సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా చేసింది. అక్టోబరు 18న మూవీ థియేటర్లలోకి రానుంది. మరి ఈసారి కిరణ్ ఏం చేస్తాడో చూడాలి?




# 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.



# స్టార్ హీరో సినిమా ఆఫర్ అయినా పాత్ర నచ్చకపోతే చెయ్యను

రీసెంట్‌గా 'హృదయపూర్వం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్న హీరోయిన్ మాళవిక మోహనన్.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పెద్ద సినిమాల్లో కాదు.. పాత్ర బలంగా ఉన్నా సినిమాలు చేయాలని ఉందటూ చెప్పుకొచ్చింది. 'ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మొదట్లో ఎవరైనా స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్స్ సినిమాలో చాన్స్ వస్తే చేయాలి అనుకుంటారు. అలా చేస్తే కెరీర్‌లో తొందరగా ఫేమ్ వస్తుందని భావిస్తారు. కానీ కాలక్రమేనా ఆ ఆలోచనలో మార్పు వస్తుంది. నేను మొదట్లో అలాగే అనుకునే దాన్ని. కానీ ఇప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో గుర్తిండిపోయే పాత్రలు చేస్తూ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి అనుకుంటున్నా. పెద్ద సినిమాలో ఆఫర్ వస్తే జాయిన్ కావచ్చు కానీ.. అది గుర్తింపు లేని పాత్ర అయితే ప్రేక్షకులు మనల్ని అంగీకరించరు. అందుకే అవకాశాలు రావడం కాస్త ఆలస్యం అయినా మంచి కథ ఎంచుకుని, స్ట్రాంగ్ పాత్రతో ప్రేక్షకులను అలరించాలి అనుకుంటున్నా. బాలీవుడ్‌లో కూడా అలాంటి కథలనే ఎంచుకునేందుకు ప్రయత్నిస్తున్నా' అని తెలిపింది మాళవిక. ప్రజెంట్ మాళవిక మోహనన్ చేతిలో ప్రభాస్ 'రాజాసాబ్', కార్తీ 'సర్దార్ 2' వంటి చిత్రాలు ఉన్నాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com